

అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత, నిరుపేదల పెన్నిధి
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు
శ్రీ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గారికి
జన్మదిన శుభాకాంక్షలు

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఉమ్మడి నల్లగొండ జిల్లా
ADVT Feature
పేజీలు : 8
జులై 18, 2023
ప్రత్యేక అనుబంధం

మాట తప్పను... మడమ తిప్పను

- ఉమ్మడి జిల్లా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు
- అభివృద్ధి లో అగ్రగామి తెలంగాణ
- మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారనున్న తెలంగాణ
- వెలుగు జిలుగుల తెలంగాణ.. విద్యుత్ సరఫరాలో నెంబర్‌వన్
- కేంద్ర ప్రభుత్వం కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం
- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



'మాట తప్పను.. మడమ తిప్పను. ఇచ్చిన మాట ప్రకారం ఏ పనైనా చిత్తశుద్ధితో పూర్తి చేయడమే కాకుండా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా పూర్తి చేస్తున్నాం. సీఎం కేసీఆర్ సహకారంతో సూర్యాపేట జిల్లాతో పాటు నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశాం. కాళేశ్వరం జలాలు సూర్యాపేటకు రప్పించి రెండు పంటలకూ నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ కే దక్కుతుంది. ఇప్పుడు రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారు. దీనికి తోడు ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు రైతులకు ఎంతో ఉపయోగ పడుతోంది. ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ తీసుకుని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు సంతోషంగా ఉన్నారు' అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నవ తెలంగాణ ప్రతినిధితో మాట్లాడారు...

నవతెలంగాణ –సూర్యాపేట

మిగతా 2లో





మాట తప్పను.. మడమ తిప్పను

- మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారనున్న తెలంగాణ
- వెలుగు జిలుగుల తెలంగాణ.. విద్యుత్ సరఫరాలో నెంబర్‌వన్
- 18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం
- 5,741 మెగావాట్ల సోలార్ విద్యుతు ఉత్పత్తి
- కేంద్ర ప్రభుత్వం కుట్రలను, విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం
- విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో గణనీయమైన పురోగాభివృద్ధి సాధించిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.తన జన్మ దినోత్సవం సందర్భంగా ఆయన నవ తెలంగాణ ప్రతినిధి తో మాట్లాడారు.రాష్ట్ర విభజన తర్వాత నుంచి పవర్ శరవేగంగా అభివృద్ధి సాధించిందని వెలుగు జిలుగుల రాష్ట్రంగా తెలంగాణ కీర్తి నేడు దశ దిశలా వ్యాపించిందని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అంటే 2014కు ముందు విద్యుత్ కోతలతో సహా అనేక సమస్యలను రాష్ట్రం ఎదుర్కొన్నదని చెప్పారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రత్యేక దృష్టిని సారించి.. విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టడమే కాకుండా విద్యుత్ కోతలను అధిగమించి.. మిగులు విద్యుత్ దశకు రాష్ట్రం చేరుకున్నదని పేర్కొన్నారు. అంతే కాకుండా వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోందని వ్యవసాయ రంగానికి సబ్సిడీ కింద ప్రభుత్వం రూ.36,890 కోట్లు కూడా విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 26.96 లక్షల వరకు ఉన్నాయని చెప్పారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నది తెలంగాణ రాష్ట్రం ఒక్కటే కావడం.. కరెంటు కోతలు, పవర్ హాలీడేలకు శాశ్వత ముగింపు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్ర విభజన నాటికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు 19 లక్షల 2 వేల వరకు ఉండగా.. ఇప్పుడు వాటి సంఖ్య 26 లక్షల వరకు పెరిగిందని పేర్కొన్నారు.



18,453 మెగావాట్లకు పెరిగిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం..

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను కూడా మెరుగుపర్చిందని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందిస్తోంది. రాష్ట్ర విభజన నాటికి రాష్ట్రంలో స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే ఉండేదని ఇప్పుడు స్థాపిత సామర్థ్యం 18,453 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. ఇప్పుడు 16 వేల మెగావాట్లకు పైగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ వేసవిలో 15 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ వచ్చినా విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశామని చెప్పారు. పరిశ్రమలకు ఇచ్చే పవర్



హాలీడేలను పుల్‌స్టాప్ పెట్టిందని తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో కంపెనీలు పూర్తి సామర్థ్యంతో పని చేస్తుండటంలో వల్ల పారిశ్రామిక కార్మికులకు నిరంతరం ఉపాధి పొందుతున్నారని స్పష్టం చేశారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలను మెరుగుపర్చడం కోసం ప్రభుత్వం రూ.38,070 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు.

మరో మూడేళ్లలో అదనంగా 12,677 మెగావాట్లు..

తెలంగాణలో పెరిగే విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని 28 వేల మెగావాట్లకు తీసుకుపోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని పేర్కొన్నారు. విభజన చట్టంలోని ఇచ్చిన హామీ మేరకు రామగుండంలోని ఎన్‌టీపీసీ ద్వారా 4 వేల మెగావాట్లకు కేంద్రం నుంచి ఆమోదం తీసుకున్నదని తెలిపారు. ఇప్పటికే మొదటి దశలలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్ల నిర్మాణాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. 4వేల మెగావాట్ల యాదాద్రి ప్లాంటు నిర్మాణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు.ఛత్తీష్‌గఢ్ నుంచి రెండో దశలో మరో 1000 మెగావాట్లు, సింగరేణి నుంచి మరో 800 మెగావాట్లు, సీఎన్‌జీ ద్వారా 90 మెగావాట్లు, సోలార్ ద్వారా 1,584 మెగావాట్లు, హైడెల్ ద్వారా 90 మెగావాట్లు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వీటన్నింటి ద్వారా వచ్చే మూడేళ్లలో 12,677 మెగావాట్లు అదనంగా వచ్చి చేరుతుందని పేర్కొన్నారు. ఇప్పుడున్న కరెంట్‌ను కలుపుకొంటే మూడేళ్ల తర్వాత తెలంగాణలో 28వేల మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యానికి చేరుకుంటుందని చెప్పారు. దీంతో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారుతుందన్నారు.

2,126 యూనిట్లకు పెరిగిన తలసరి విద్యుత్ వినియోగం..

తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. 2014లో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 1,356 యూనిట్లు మాత్రమే ఉండేదని అది 2021-22 నాటికి 2,126 యూనిట్లకు పెరిగిందని తెలిపారు. ఈ ఏడాది మరిన్ని యూనిట్ల వరకు తలసరి వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో జాతీయ సగటున పరిశీలిస్తే 1,255 యూనిట్లుగా నమోదైందని చెప్పారు. తెలంగాణ తలసరి వినియోగం, జాతీయ తలసరి వినియోగం కన్నా 69శాతం ఎక్కువగా నమోదైందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో నష్టాలను కూడా అధిగమించిందని చెప్పారు. 2014లో 16.06 శాతం నుంచి 11.01శాతం వరకు తగ్గిందని పేర్కొన్నారు.

యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల నిర్మాణం..

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కోతల నుంచి మిగులు విద్యుత్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెండు పవర్ ప్రాజెక్టులను నిర్మిస్తోందని తెలిపారు. భద్రాద్రిలో 1080 మెగావాట్ల సామర్థ్యంతో 4 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. 800 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన కొత్తగూడెం ప్లాంట్‌లోనూ ఉత్పత్తి ప్రారంభమైందని చెప్పారు. మంచిర్యాల **జిల్లా జైపూర్‌లో 1200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి నిర్మించిన ప్లాంటు కూడా ప్రారంభమైందని తెలిపారు.దీనికి అదనంగా 8,085 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.**

యాదాద్రి పవర్ ప్లాంట్....

నల్లగొండ జిల్లా దామరచర్లలో టీఎస్ జెన్‌కో నిర్మిస్తున్న 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు చివరి దశకు చేరుకున్నాయని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.

5,741 మెగావాట్ల సోలార్ విద్యుతు ఉత్పత్తి..

ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంలో తెలంగాణ అగ్రగామిగా నిలుస్తున్నదన్నారు. రాష్ట్రం ఏర్పడే నాటికి సోలార్ పవర్ కేవలం 74 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే ఉండేదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్ల ఇప్పుడు రాష్ట్రంలో 5,741 మెవాట్ల సోలార్ పవర్ ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. దీంతో విద్యత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్‌గా నిలిచిందని మంత్రి స్పష్టం చేశారు.

కేంద్రం కుట్రల నుండి విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించాం...



తెలంగాణలో కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. సింగరేణి సంక్షోభంలోకి వెళితే దక్షిణ భారతదేశ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ కుప్పకూలుతుందనే సంగతి ప్రధానికి తెలియదా అని ప్రశ్నించారు.సింగరేణి ప్రైవేటీకరణ అనేది కేవలం ఆరు జిల్లాల సమస్య కాదని, సమస్త తెలంగాణ అంశమని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిని దెబ్బతీసే భారీ కుట్రలో భాగంగానే ఇది జరుగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎం కేసిఆర్ సంకల్పాన్ని ఎలాగైనా దెబ్బ తీయాలన్న కేంద్రం కుట్ర ఇందులో దాగి ఉందని మండిపడ్డారు. బోర్లపై ఆధారపడ్డ అన్నదాతల బతుకులు మళ్లీ బోర్లాపడేలా చేయాలన్నదే బీజేపీ దురుద్దేశమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రపంచవ్యాప్తంగా వస్తున్న గుర్తింపు, గౌరవాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఓర్వలేక పోతోందన్నారు. విద్యుత్ ఉత్పత్తిని దెబ్బతీసి.. తద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు కరెంట్ లేకుండా చేయాలని కేంద్రం కుట్ర చేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్ర థర్మల్ పవర్ జనరేషన్ లో సింగరేణి పాత్ర అత్యంత కీలకమైనదని, దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు, గృహ అవసరాలకు 24 గంటల పాటు ఇస్తున్న నాణ్యమైన విద్యుత్ సరఫరాను అడ్డుకోవాలన్న దురాలోచనతోనే కేంద్రం సింగరేణిపై కక్ష కట్టిందన్నారు. రైతులతో పాటు రాష్ట్రంలోని దళిత, గిరిజన, కుల వృత్తులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ ఫలాలను గండికొట్టాలని కేంద్రం చూస్తోందన్నారు. అందుకే ఉచిత పథకాలను.. అనుచితాలని స్వయంగా



ప్రధానమంత్రి ప్రకటించడం ఆయనకు పేద ప్రజలపై ఉన్న కక్షపూరిత వైఖరిని వెల్లడిస్తుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను తెలంగాణ బలంగా అడ్డుకోవడం, మోటర్లకు మీటర్లు పెట్టమని తెగేసి చెప్పడంతో కేంద్రం దొడ్డిదారిలో సింగరేణిపై కన్నేసిందని మండిపడ్డారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే.. తెలంగాణ ఇక అంధకారంలోకే అనే మాటలు చాలా వినిపించాయని కానీ ఇప్పుడు.. మిగిలిన రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణే విద్యుత్ సంక్షోభం లేకుండా హాయిగా ఉందన్నారు. దేశంలోని మెజారిటీ రాష్ట్రాలు విద్యుత్ రంగంలో సంక్షోభం ఎదుర్కొంటున్నాయని కానీ తెలంగాణ రాష్ట్రం మాత్రం వెలుగుల్లో ఉంటుందని తెలిపారు. దేశంలో కరెంట్ ఉంటే వార్త.. తెలంగాణలో కరెంట్ పోతే వార్త అని నిజానికి ఇప్పుడు పరిస్థితి అలాగే ఉందని... వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగిస్తోందని తెలిపారు.రాష్ట్ర అవతరణ తరువాత విద్యుత్ రంగంలో తెలంగాణకు పెద్ద దెబ్బ తగులుతుందనె అభిప్రాయాలు వచ్చాయని కానీ ఇప్పుడు అలా అన్న వాళ్లే.. కరెంట్ కోతలు లేని తెలంగాణను చూసి ఆశ్చర్యపోతున్నారని పేర్కొన్నారు. ఇంధన రంగం ప్రాముఖ్యతను గ్రహించి.. పవర్ పొజిషన్‌ను మెరుగుపరచుకోవడంపై తెలంగాణ దృష్టి సారించిందని తెలిపారు. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 ప్రధాన రాష్ట్రాల్లో సగానికి పైగా బీజేపీ పాలిత రాష్ట్రాలే ఉన్నాయని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్, ట్రాన్స్‌మిషన్ తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంట్ సమస్య లేదన్నారు. సరైన ప్రణాళిక, బొగ్గు వనరుల సమర్థవంతమైన నిర్వహణ కారణంగా మాత్రమే తెలంగాణ తన గరిష్ట డిమాండ్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటోందని తెలిపారు.

జిల్లాకు వరం కాళేశ్వరం

- వరప్రదాయని మెడికల్ కళాశాల
- మేనిఫెస్టోలో లేని హామీలు అమలు
- మినీ హైదరాబాద్ దిశగా అడుగులు,
- అభివృద్ధే లక్ష్యం గా జగదీశ్‌రెడ్డి మార్క్



నవతెలంగాణ-సూర్యాపేట

శాసనసభ్యుడుగా 9ఏండ్లు పూర్తి చేసుకున్న అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం....

2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు నాయకత్వంలో అభివృద్ధి పథంలో రాష్ట్రం అన్ని దేశాలలో అత్యుత్తమ రాష్ట్రంగా కీర్తించబడుతున్నది. తొలి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు వాటర్ గ్రిడ్, హరితహారం, పవర్ గ్రిడ్, డిజిటల్ తెలంగాణ, పెన్షన్లు, రేషన్ బియ్యం, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, దళిత బంధు,ధరణి తదితర సంక్షేమ పథకాలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో జరుగుతున్న కృషిలో భాగంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సూర్యాపేట నియోజకవర్గంలో దాదాపుగా పదివేల కోట్ల రూపాయల కు పైగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులో స్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల కోట్ల రూపాయల వ్యయంతో జగదీశ్ రెడ్డి వివిధ రకాల అభివృద్ధి పనులను చేపడుతూ అభివృద్ధి కి బాటలు వేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జగదీశ్‌రెడ్డి మంత్రి కావడంతో పట్టణం అభివృద్ధి పథంలో ఉరకలు పెడుతుంది. ప్రపంచంలో అద్భుత నిర్మాణమైన కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సూర్యాపేట జిల్లాకు రెండు పంటలకు సాగునీరు అందించడం తో పాటు వ్యవసాయ రంగానికి 24 గంటలు విద్యుత్ సరఫరాతో రైతుల నేస్తంగా జగదీష్ రెడ్డి గారు పేరుగాంచారు.అదేవిధంగా



అదేవిధంగా డబల్ బెడ్రూమ్ ఇండ్లు, మిషన్ కాకతీయ, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్‌లు అన్ని కుల సంఘాలకు బిల్డింగ్ నిర్మాణాలు, పురాతన దేవాలయాల అభివృద్ధి, దాదాపుగా పట్టణంలో 10 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత మంత్రి జగదీశ్‌రెడ్డి కె దక్కింది.ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రారంభంతో జిల్లాకు రెండు పంటలకు నీరు అందుతుంది. దీంతో దశాబ్దాల కల సాకారం అయ్యింది. జిల్లాలో 2.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మేనిఫెస్టోలో లేని పనులు కూడా చేపట్టడం జరిగిందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.దేశానికే తలమానికమైన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభంతో జిల్లాలో రెండు పంటలకు సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభంతో జిల్లాలో గల 13 మండలాలకు లబ్ది చేకూరుతుంది. అదేవిధంగా జిల్లాలో చెరువులు, కుంటలు కాలువల్లోకి సమృద్ధిగా నీరు చేరింది. జిల్లాలో ఉన్న బీడు భూములు అన్ని పంట భూములుగా మారాయి. ఈ క్రమంలో జిల్లాలో 2.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది .జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని 13 మండలాలకు శ్రీరాంసాగర్ జలాలు కాలవలో పారుతున్నాయి. ప్రధానంగా మూడు నియోజకవర్గాల పరిధిలో గల 284 గ్రామాలకు గాను 250 గ్రామాలలోని 465 చెరువులు,కుంటాలలో నీటిని నింపడం జరిగింది. ప్రధానంగా ప్రాజెక్టు ప్రారంభంతో జిల్లాలో సాగు ,తాగునీటి కొరత తీరింది.



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం జిల్లా రైతాంగానికి వరప్రదాయిని గా నిలిచింది. శ్రీ రామ్ సాగర్ కాలవలు తవ్వి దశాబ్దాలు గడుస్తున్నా ఒక్క పంటకు నీరు నోచుకోని పరిస్థితి గత పాలకవర్గాల హయాంలో ఉండేది. నీటి లభ్యత లేకపోవడం కాలువలు శిథిలావస్థకు చేరి పేరు గొప్ప ఊరు దిబ్బ మారిన చందంగా నెలకొని ఉండేది. ఈ తరుణంలోనే గోదావరి

జగదీశ్‌రెడ్డి కి సీఎం కేసీఆర్ తో ఉన్న చనువుతో సూర్యాపేటను జిల్లా గా మార్చిన ఘనత ఆయనకే దక్కింది. జిల్లా కేంద్రంలో అధునాతన పద్ధతిలో కలెక్టరేట్ ,ఎస్పీ కార్యాలయాల నిర్మాణాలు, మెడికల్ కాలేజీ ఏర్పాటు, పట్టణానికి వన్నె తెచ్చే విధంగా రోడ్డు వెడల్పు కార్యక్రమంతో పాటు మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, మోడ్రన్ కూరగాయల మార్కెట్ నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీళ్లు,



జలాలను ఒడిసిపట్టి ఎత్తిపోతల ద్వారా నీటిని రిజర్వాయర్ ద్వారా మళ్లించడం ద్వారా నీటి లభ్యతతో సాగు విస్తీర్ణం జరుగుతుంది. కాలేశ్వరం ప్రాజెక్టు తో జిల్లా రైతాంగం లో ఆనందం నిండుకుంది. ప్రధానంగా విద్యుత్తు శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి కృషి ఫలితంగా జిల్లాకు రెండు పంటలకు నీరు అందుతున్నది అనేది అందరికి తెలిసిందే. గోదావరికి సుమారుగా 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యాపేట జిల్లాకు కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో రైతుల ప్రజల కల సాకారం అయినది.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, యువతకు, మహిళలకు అవసరమైన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ప్రధానంగా వెయ్యి కోట్లకు పైగా వెచ్చించి



నిర్మించనున్న మెడికల్ కళాశాల జిల్లాకే తలమానికంగా ఉన్నది. ఇప్పటికే కళాశాలలో క్లాసులు ప్రారంభం అయినాయి. అదేవిధంగా ఆసియా ఖండంలోనే అద్భుత నిర్మాణంగా జిల్లా కేంద్రంలో గల పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో 30 కోట్లతో నిర్మితమైన ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ మార్కెట్ నిర్మాణం పూర్తి అయి ప్రారంభానికి సిద్ధంగా ఉంది. అదేవిధంగా పేద ముస్లిం ప్రజలు పెళ్లిళ్ల చేసుకునేందుకు 2 కోట్ల వ్యయం తో షాది ఖానా నిర్మించనున్నారు. ఇది గాక



ప్రస్తుతం 50 లక్షలతో నిర్మితమవుతున్న 450 సంవత్సరాల కిందటి పెద్ద మసీదు నిర్మాణం అవుతుంది.ఇంకా మిగిలిన నిర్మాణం కోసం మరో 50 లక్షలను మంత్రి మంజూరు చేస్తున్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పాత జాతీయ రహదారిని విస్తరించడం జరిగింది. దాదాపుగా 25 కోట్ల రూపాయల వ్యయంతో అద్భుతమైన సుందరీకరణ ఈ రహదారిపై చేపట్టనున్నారు. అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తూ నిత్యం ప్రజల సాధక బాధల్లో అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంలో ఉన్న తృప్తి ఎందులోనూ కూడా లభించలేదని మంత్రి జగదీశ్ రెడ్డి నవతెలంగాణ ప్రతినిది తో పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రాగద్వేషాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ. భాగస్వామ్యం కావాలని బంగారు తెలంగాణ సాధనకు పునరంకితం కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.మున్ముందు మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట 'మినీ హైదరాబాద్' గా దూసుకు పోతుందని ఆయన నిండు నూరేళ్లు జీవించాలని ప్రజలు ఆకాంక్షించారు.



ఉమ్మడి జిల్లా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు

మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

'సూర్యాపేట జిల్లాతో పాటు నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశాం. కాళేశ్వరం జలాలు సూర్యాపేటకు రప్పించి రెండు పంటలకూ నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది. ఇప్పుడు రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తన జన్మదినం సందర్భంగా....

తెలంగాణ రాష్ట్ర ఆశయ సాధనకు తమ ప్రాణాలను బలిదానం చేసుకున్న ఘనత ఈ నేలకు వుంది. చరిత్రలో ఇంత సుదీర్ఘకాలం నడిచిన ఉద్యమం లేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన సూర్యాపేట జిల్లా వాసులు నడిగమ అంజయ్య, సోమగాని భరత్, విగడ సాయికుమార్, అన్నెం అనిత, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, సత్తు



వీరనాగులు, జిల్లా దేవేందర్, ఇరగదిండ్ల మల్లయ్య, ఇతర అమరవీరులకు శిరస్సువంచి నివాళులు ఆర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. అమరుల కుటుంబాలకు న్యాయం చేసేందుకు వారి ఆశయలను నేరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తున్నది. తెలంగాణ సాధనలో ప్రాణాలర్పించిన యువకులు, త్యాగధనులకు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రధాతలు ప్రొఫెసర్ జయశంకర్ సారుకు, సాగునీటిరంగ నిపుణులు ఆర్.విద్యాసాగర్ రావు కి నివాళులు ఆర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన



మహెూద్యమంలో మనమంతా భాగస్వాములం. నాటి ఉద్యమకారుడు, గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఏ ఆశయం సిద్ధించాలని తపించారో... ఆ నాయకుడే తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆ ఆశలు, ఆ ఆకాంక్షలు అన్నింటిని నెరవేరుస్తున్నారు.తెలంగాణ ధనిక రాష్ట్రంగా మారుతుందని ఉద్యమ సమయంలోనే కేసిఆర్ అనేక సార్లు చెప్పారు.ఆ మాటలు నేడు నిజమయ్యాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో మన తెలంగాణ రాష్ట్రం 20.00 శాతము ఆదాయ వృద్ధిరేటుతో అగ్రగామిగా నిలిచింది. 2015-16 నుండి 2021-22 వరకు 12.6 శాతం జి.యస్. డి.పి సగటు వార్షిక వృద్ధి రేటు తో తెలంగాణ మూడవ స్థానంలో ఉంది.సంక్షేమంతో పాటు అభివృద్ధిలోనూ తెలంగాణ రాష్ట్రం ముందడుగు వేస్తున్నది.



విద్యుత్ కొరత సవాల్ ను సమర్ధవంతంగా అధిగమించాం. ఇవాళ విజయవంతంగా కోతల్లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే స్థితికి వచ్చాం.

మిషన్ భగీరధ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరధ సూర్యాపేట జిల్లాలో ఈ పథకం క్రింద గ్రామాల్లో ప్రతి మనిషికి రోజు 100 లీటర్లు, పట్టణాల్లో 135-150 లీటర్ల త్రాగునీరు సరఫరా చేయాలని పనులు చేపట్టారు.ఇందుకు గాను 855 కోట్ల రూపాయలతో పథకం మంజూరు అయింది. అందులో భాగంగా ఒక జల శుద్ధి,40 జల బండగారములు పూర్తి అయ్యాయి.16 వందల88 కి.మీ పైపులైన్ నిర్మాణం జరిగింది. ఇందుకు గాను 670 కోట్లు ఖర్చు అయింది. ఇంటింటికీ నల్లాల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు 23 మండలాలకు 366 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి.ఇందులో భాగంగా జిల్లాలో 844 ట్యా%శీ%కులు,2475 కి.మీ పైపులైన్ పూర్తి అయింది.

రైతు బంధు : వ్యవసాయ రంగంలో పెరిగిపోతున్న సంక్షోబాన్ని నివారించేందుకు,అప్పుల ఊబిలో రైతులను కాపాడేందుకు తీవ్రంగా ఆలోచించిన రాష్ట్ర ముఖ్య మంత్రి .కె.చంద్రశేఖర్ రావు రైతు బంధు పథకాన్ని రూపొందించారు. ఈ పథకం ద్వారా ఎకరానికి రూ.8 వేల చొప్పున పంట పెట్టుబడి సాయం ప్రభుత్వమే రైతులందరికి నేరుగా అందిస్తుంది. సూర్యాపేట జిల్లాలో 264787 రైతులకు 630468 ఎకరాలకు గాను ప్రతి ఎకరానికి రెండు పంటలకు గాను 2018 సంవత్సరం లో 8000 చొప్పున 2019 నుండి ఇప్పటి వరకు 10000 చొప్పున పెట్టుబడి సహాయం గా పది విడతలకు గాను 2721కోట్లు పంపిణీ చేయడం జరిగింది.

రైతుల రుణమాఫీ : రైతులకు రుణ మాఫీ పథకం కింద జిల్లాలో 175492 మంది రైతులకు 1032 కోట్లు రుణమాఫీ చేయడం జరిగింది. రైతు బంధు పథకంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కి రైతుల సంక్షేమం పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుంది.



రైతులకు జీవిత బీమా : రైతులు భూమిని నమ్ముకొని బతుకుతున్నారు.రాష్ట్రంలో చాలా మంది చిన్నసన్నకారు రైతులే ఉన్నారు.ఒక్క ఎకరం లోపు భూమి ఉన్న రైతులు



18 లక్షల మంది ఉన్నారు.అటువంటి పేద రైతులు చనిపోతే,ఆయన కుటుంబం ఉన్నట్టు0డి అగాధంలో పడిపోతుంది.కాబట్టి మరణించిన రైతుల కుటుంబాలకు 5 లక్షల భీమా కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.రైతుల తరుపున ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది.ప్రతి రైతుకు భీమా పట్టా అందిస్తాం.రైతులు కోరుకున్న వారినే నామినీలుగా చేర్చాలని అదికారులను ఆదేశించం.రైతు చనిపోయిన వెంటనే ఆయన కుటుంబానికి భీమా మొత్తం అందే విధానానికి రూపకల్పన చేశాం.జిల్లాలో 2018-22 వరకు రైతు భీమా లబ్ధి పొందిన రైతుల సంఖ్య 3314 మంది,బీమా సొమ్ము 165.70 కోట్లు రైతులకు చెందిన నామినిలకు కోట్ల రూపాయల బీమా మొత్తం అందజేయడం జరిగింది.

విద్యుత్ శాఖ : భారతదేశంలో ఏ రాష్ట్రము అమలు చెయ్యని విదంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 2018 నుండి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతుంది.మొత్తం 4,16,423 కనెక్షన్లలో 1,46,306 మంది వ్యవసాయ రైతులు లబ్ధి పొందుతున్నారు.అలాగే రూ.100 కోట్ల రూపాయలతో చివ్వె0ల మండలం వట్టి ఖమ్మ0పహాడ్ లో



400/220/132 కేవీరూ.20 కోట్లతో సీతారామపురం



220/132,రూ. 30 కోట్ల వ్యయంతో మునగాల వద్ద 132/33,రూ.8 కోట్లతో ఐదు 33/11కేవీసబ్ స్టేషన్ లు నిర్మించడం జరిగింది.రూ.33.12 కోట్లతో 1656 డిస్ట్రిభూషణ్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయుట జరిగింది.రూ.12.26 కోట్ల వ్యయంతో 12352 లూజ్ లైన్ విద్యుత్ స్థంబాలు సరిచేయడం,రూ.6.23 కోట్లతో 33కె.వి,ఒకటి 11 కేవీసబ్ స్టేషన్ ద్వారా మిషన్ భగీరథ సంబంధిత విద్యుద్దీకరణ పనులు పూర్తి చేయడం జరిగింది. మోతె మండలం అన్నారిగూడెం లో 2 కోట్లతో చేపట్టిన సబ్ స్టేషన్ నిర్మాణ దశలో ఉంది.32 కోట్ల 11 లక్షల రూపాయల వ్యయంతో 6 వేల 400 వ్యవసాయ ఉచిత విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది.8 కోట్ల93 లక్షల వ్యయంతో 1900 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేశారు. జిల్లా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 2 వేల 70 లక్షల రూపాయల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు మంజూరు చేశారు.

దళిత బంధు పథకం: జిల్లాలో ఒక్కక్క కుటుంబాలకు దళితబందు పథకం ద్వారా 10 లక్షల చొప్పున 2568 కుటుంబాలకు 256.80 కోట్ల రూపాయలు వివిధ పథకాల కోసం మంజూరు చేసి దళిత బంధు ఖాతాలలో జమ చేశారు.సూర్యాపేట జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతరం అమూల్యమైన సలహాలు,సూచనలు అందిస్తూ అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాగద్వేషాలకు అతీతంగా జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, సూర్యాపేట ను మినీ హైదరాబాద్ గా నిర్మాణమునకు సహకరించాలని కోరుతూ, తనకు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి మంత్రి జగదీశ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

























మా జగదీశుడు

- విధేయతకు నిదర్శనం...సీఎం కేసీఆర్
- ఉచిత విద్యుత్ క్రెడిట్ మంత్రిదే....కేటీఆర్
- ఉమ్మడి జిల్లాలో ఏకచ్ఛత్రాధిపత్యం

నవతెలంగాణ-సూర్యాపేట

బహుశా ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి జగదీశ్‌రెడ్డిని ఎన్నోసార్లు పలు సభలు, సందర్భాల్లో ప్రశంసించినట్లు నేటికి కూడా ఎవ్వర్ని కూడా అలా ఉచ్చరించిన దాఖలాల్లేవని చెప్పొచ్చు.ఉద్యమబీజం ఆరంభం నుండి కేసీఆర్‌కు నమ్మకస్తుడిగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ఉత్తేజాన్ని రేకెత్తించే ప్రసంగాలు,మీడియా సమావేశాలు ఇలా చెప్పుకుంటూ పోతే తరగని బంధం వారి మధ్య పెనవేసుకుంది.ఎంతో మంది అందులో ప్రతిపక్షాలతో పాటు స్వపక్షంలో కూడా ఇద్దరూ, ముగ్గురూ కేసీఆర్, జగదీశ్‌ల మధ్య ఉన్న బంధాన్ని వీడదీసేందుకు పడరాని పాట్లు ఆనాటి నుండి నేటి వరకు కూడా పడుతుండడం హాస్యాస్పదంగా మారింది.ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రఉద్యమం నుండి కెసిఆర్ వెంటే ఉంటూ వస్తున్న 'జగదీశ్‌రెడ్డి' జన్మదినోత్సవం సందర్భంగా 20 14 నుండి అందిస్తున్న ప్రత్యేక కథనం.

2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడతలోనే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంత్రి పదవి పొందినప్పటి నుండి నేటి వరకు కూడా ఆయనపై వస్తున్న రూమర్లు హాస్యాస్పదంగా నెలకొన్నాయి.ఒకప్పుడు కాంగ్రెస్ కు కంచుకోటలాగా ఉన్న ఉమ్మడి నల్గొండ జిల్లా నేడు బీఆర్ఎస్ పార్టీకి దారాదత్తమైంది.ఇదంతా ఆషమాయిషీగా సాధ్యం కాలేదు.కాంగ్రెస్‌లో ఎందరో ఉద్దండులు, ఐదారుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచినవారు,ముఖ్యమంత్రి రేసులో ఉన్న నాయకులు ఉమ్మడి జిల్లాలో వున్నారు.వీరందర్ని ఎదుర్కొని ఉమ్మడి జిల్లాను బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా మార్చడంలో మంత్రి జగదీశ్‌రెడ్డి పాత్ర కీలకమైనదనేది బహిరంగ రహస్యమే.ఒక్కడే అన్ని నియోజకవర్గాల్లో రేయింబవళు తిరుగాడుతూ పార్టీని బలోపేతం చేశారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.అదేవిధంగా ఎలాంటి ఎన్నికలు వచ్చినా సరే అక్కడ వ్యూహాత్మకంగా ఎత్తుగడలు వేస్తూ పార్టీ అభ్యర్థుల విజయంలో మంత్రి కీలకంగా వ్యవహరించేవారు. ఈ రకంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకఛత్రాధిపత్యంతో తన మార్కు రాజకీయాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలోనే జగదీశ్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష పార్టీలతో పాటు సొంత పార్టీలో ఒకరిద్దరు మంత్రిని పలుమార్లు ఇరకాటంలో పెట్టేందుకు ఎన్నోమార్లు ప్రయత్నాలు చేశారు. ఇదికాక ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రికి మధ్య సంబంధాలు తెగిపోయాయని ఎన్నో రకాలుగా అసత్యప్రచారాలను మోశారు.అయినప్పటికీ మంత్రి మాత్రం ఎప్పుడు కూడా నిండు కుండలా తొణకకుండా చిరు నవ్వుతో ప్రతిపక్షాలతో పాటు తనపై విమర్శలు చేస్తున్నవారిని తనదైన శైలిలో వాటిని ఎదుర్కొంటూ సీఎం



కేసీఆర్ వద్ద తన బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ వచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఉద్యమం నుండి కేసీఆర్ వెంటే ఉంటూ వినయ విధేయుడిగా గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచారు.2014 ఎన్నికల్లో సూర్యాపేట అసెంబ్లీ స్థానం నుండి జగదీశ్‌రెడ్డిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని ఆనాడు కేసీఆర్ ప్రకటించి అనుకున్నట్టుగానే తొలి విడతలోనే జగదీశ్‌రెడ్డి కి మంత్రి పదవి ఇచ్చిన విషయం తెలిసిందే.ఇక అప్పటినుండి ప్రస్తుతం వరకు ఉమ్మడి జిల్లాలో ఆయన "పెద్దన్న" పాత్ర పోషిస్తున్నారు.2014లో ఆయన విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో జగదీశ్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొన్నం ప్రభాకర్ అవినీతి



ఆరోపణలు చేస్తూ మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కాలంలో జగదీశ్‌రెడ్డి మంత్రి పదవి తప్పనిసరిగా పోతుందని పలువురు పలురకాలుగా చర్చించుకున్నారు.ఈ క్రమంలోనే జరిగిన మంత్రివర్గ విస్తరణలో మంత్రిని విద్యాశాఖ నుండి విద్యుత్‌శాఖతో పాటు ఎస్సీ అభివృద్ధి శాఖ కూడా అదనంగా కేటాయిస్తూ కేసీఆర్ మరింతగా బాధ్యతలు పెంచారు. దీంతో కేసీఆర్, జగదీశ్‌రెడ్డిల బంధం పటిష్టమైనదిగా ఆనాడు నిలిచింది.అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో జగదీశ్‌రెడ్డి హవా అప్రతిహతంగా కొనసాగుతూ వచ్చింది. ఇదిలా ఉండగా ఆ రోజుల్లోనే కోమటిరెడ్డి బ్రదర్స్ జగదీశ్‌రెడ్డిని ఎదుర్కొనేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు.కాగా బ్రదర్స్ ఆనాడు బీఆర్ఎస్ పార్టీలో చేరుతారనే ప్రచారం కూడా నెలకొన్న విషయం విధితమే. ఈ క్రమంలో జగదీశ్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వారి రాకకు చెక్ పెట్టినట్లు అప్పుడు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఇది కాక అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిని తెరపైకి తెచ్చి పార్టీలో చేరే విధంగా చక్రం తిప్పారు.ఈ పరిణామంతో కోమటిరెడ్డి బ్రదర్స్ చేరకుండా మంత్రి అడ్డుకట్ట వేశారనే ప్రచారం వినిపించిన విషయం తెలిసిందే. కాలక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా సీఎం కేసీఆర్ వద్ద సాన్నిహిత్యాన్ని పొందారు.ఇందుకుగాను గుత్తాకు రైతు సమన్వయ సమితి చైర్మెన్‌గా తర్వాత మండలి చైర్మెన్‌గా అవకాశం కల్పించారు.ఆనాడు ఉమ్మడి జిల్లాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తన సన్నిహితుడుగా పేరుగాంచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బరిలో నిలిపారు. గెలుపు కోసం ఆయన సర్వం భుజస్కంధాలపై వేసుకుని ఉమ్మడి జిల్లాలో ప్రచారం నిర్వహించారు.కాగా



రా జ గో పా ల్ రె డ్డి

గెలుపొందిన విషయం తెలిసిందే. అనంతరం పల్లా ని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పరిచయం చేసి పార్టీ పదవిని ఇప్పించారు. పల్లా సీఎం కేసీఆర్ వద్ద ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. కాగా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పల్లా గెలుపు బాధ్యతను మంత్రి తీసుకొని గెలిపించిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా... కలలో కూడా ఎవరూ ఊహించని విధంగా బడుగుల లింగయ్య యాదవ్‌కు రాజ్యసభ సభ పదవి ఇప్పించి సీఎం కేసీఆర్ వద్ద తన పట్టును జగదీశ్‌రెడ్డి చాటుకున్నారు.అదేవిధంగా తన సన్నిహితుడైన శానంపూడి సైదిరెడ్డికి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇప్పించుకున్నారు.ఆ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో సైదిరెడ్డిని గెలిపించుకొని మరోమారు కేసీఆర్ వద్ద తన పై ఉన్న నమ్మకాన్ని మంత్రి నిరూపించుకున్నారు. ఈ రకంగా తన మార్కు రాజకీయాన్ని ప్రదర్శిస్తూ పార్టీని, ప్రజా ప్రతినిధులను తన కనుసన్నలతో ఉమ్మడి జిల్లాలో ఏకచత్రాధిపత్యం వహిస్తూ వస్తూన్నారు. 2018 డిసెంబర్ 7న అసెంబ్లీ ఎన్నికలు రావడం బీఆర్ఎస్ పార్టీ మరోమారు అధికారంలోకి రావడం తెలిసిందే. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో గతంలో కంటే కూడా ఈసారి 12 అసెంబ్లీ స్థానాలలో 9 స్థానాలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొంది కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టింది. అనంతరం కాంగ్రెస్ నుండి గెలిచిన చిరుమర్తి లింగయ్య కూడా టీఆర్ఎస్‌లో చేరడంతో ఒక్క రాజగోపాల్ రెడ్డి మాత్రమే కాంగ్రెస్‌లో మిగిలారు.ఇటీవలే జరిగిన మునుగోడు ఎన్నికల్లో బీజేపీ నుండి పోటీ చేసిన రాజగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై ఓటమి చెందడం తెలిసిందే. దీంతో ఉమ్మడి జిల్లాలో 12 కు 12 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ పాగా వేసింది. కాగా ఆరోజులో కూడా మరోమారు మంత్రి పదవి తప్పనిసరిగా కేసీఆర్ విధేయుడుగా పేరుగాంచిన జగదీశ్‌రెడ్డికే వస్తుందనే ప్రచారం ప్రకారమే ఆయనకే మంత్రి పదవి మరోమారు వరించిన విషయం తెలిసిందే.కాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కలెక్టర్ సురేంద్రమోహన్ పలు రకాలుగా మంత్రిని ఇబ్బందులు పెట్టడంతో అది మనస్సులో పెట్టుకున్న జగదీశ్‌రెడ్డి గెలిచిన కొద్ది రోజుల్లోనే సీఎం కేసీఆర్ ఢిల్లీలో ఉన్న సమయంలో కలెక్టర్‌ను బదిలీ చేయించడం ఆ రోజుల్లో సంచలనం కలిగించిన విషయం తెలిసిందే.ఈ రకంగా ఎన్నో విషయాలలో సీఎం కేసీఆర్ వద్ద తన బంధాన్ని, పట్టును చాటుతూ వచ్చారు. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు క్రమంలో మంత్రి పదవి కోసం తాను పార్టీలోకి తీసుకొచ్చిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిలు పోటీ పడుతుండడం.... ఆనాడు అందరి అంచనాలను తారుమారు చేస్తూ సీఎం కేసీఆర్ రెండవసారి కూడా జగదీశ్‌రెడ్డికి మంత్రి పదవి కేటాయించి తన అభిమానాన్ని చాటుకున్నారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ పలు కార్యక్రమాలలో మాట్లాడుతూ గుత్తా సుఖేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా రాజకీయాలలో కలకలం రేపింది.



సీఎం ప్రకటనతో అప్పుడు కూడా తప్పనిసరిగా జగదీశ్‌రెడ్డి మంత్రి పదవి పోతుందని వాడివేడిగా ప్రచారం నెలకొన్న విషయం తెలిసిందే.ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో మాత్రం నెలరోజులపాటు మాత్రం ఉత్కంఠ ఏర్పడింది. అనంతరం జరిగిన పరిణామాలలో గుత్తా సుఖేందర్‌రెడ్డికి మండలి చైర్మెన్ పదవి దక్కింది. దీంతో మరోమారు జగదీశ్‌రెడ్డి సీఎం కేసీఆర్ వద్ద ఉన్న తన విధేయతతో చక్రం తిప్పినట్లుగా ప్రచారం కొనసాగింది.ఇక ఉమ్మడి జిల్లాలో మిగిలిన ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తప్పనిసరిగా మంత్రి పదవి దక్కుతుందని జగదీశ్‌రెడ్డి పదవి పోవడం ఖాయమని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన విషయం బహిర్గతమే .కాగా ఎవరూ ఊహించని విధంగా సీఎం కేసీఆర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి రైతు సమన్వయ సమితి అధ్యక్షులుగా నియమించడం తెలిసిందే.ఎన్నో రకాలుగా ప్రతిపక్ష పార్టీలతో పాటు పార్టీలో ఒకరిద్దరు మంత్రి పదవి విషయంలో పలువురు పలు రకాలుగా ఇబ్బందులు పెట్టాలని చూసినప్పటికీ జగదీశ్‌రెడ్డి మాత్రంకేసీఆర్ వద్ద తనకున్న పట్టుని మరింతగా బిగిస్తూ తన స్థానాన్ని మాత్రం పదిలం చేసుకుంటూ వచ్చారు.తిరిగి హంపిలో జరిగిన బర్త్‌డే ఫంక్షన్‌లో ఏదో జరిగిందంటూ ఎంపీ రేవంత్‌రెడ్డి చేసిన ట్విట్టర్ హాట్ టాపిక్‌గా మారింది. ఇది జరుగుతున్న నేపథ్యంలోనే క్యాబినెట్ మీటింగ్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ జగదీశ్‌రెడ్డిని దవాఖానలపై స్టడీకి కమిటీ సభ్యుడిగా నియమించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని 50 పడకల నుండి 200 పడకలుగా పెంచుతూ క్యాబినేట్ తీర్మానం చేసింది.ఈ పరిణామాలతో మరోమారు కేసీఆర్, జగదీశ్‌రెడ్డి మధ్య ఉన్న బంధాన్ని మరింతగా బలోపేతం చేసినట్లుగా కనిపిస్తుంది.ఇది గాక అమరవీరుడు సంతోష్‌బాబు విగ్రహ ఆవిష్కరణలో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఈరోజు రాష్ట్రంలో నిరంతరం విద్యుత్‌తో పాటు రైతులకు ఉచితంగా విద్యుత్ సరఫరా అవుతుంది అంటే దానికి మంత్రి జగదీశ్‌రెడ్డే కారణమంటూ ప్రశంసలతో ముంచెత్తారు.ఇది జరిగిన కొద్ది గ్యాప్‌లొనే ముఖ్యమంత్రి వాసాలమర్రి పర్యటనకు వచ్చి మంత్రిని పొగడ్తలతో అభినందించారు.మీజిల్లాలో మంచి మంత్రి జగదీశ్‌రెడ్డి వున్నారు.ఆయన ఉద్యమాలలో పని చేసిన వ్యక్తి.ప్రజలు కూడా సమిష్టిగా ఉంటే బాగుపడాలనే వ్యక్తి మంత్రి.....ఆయన కూడా వాసాలమర్రికి చాలా సార్లు వస్తూనే ఉంటారు.మీకు భుజం ఆనించి ఉంటాడు.ఆయన చేయాల్సిన సహకారం అంతా మంత్రి చేస్తాడు.నిజంగానే వాసాలమర్రి అదృష్టం.మంత్రి జగదీష్ రెడ్డి మంచి కష్ట పడే మంత్రి అని కేసీఆర్ ప్రశంసించారు.ఉద్యమ కాలంలో పని చేసిన మంత్రి మీ జిల్లాలో ఉండటం అదృష్టం అన్నారు.ప్రజలు ఐక్యంగా ఉండీ మంత్రి కి అండగా ఉండాలని తద్వారా మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి కి మరింత కష్ట పడతారని పేర్కొన్నారు.ఒకవైపు మంత్రిపై హాస్యాస్పదంగా విమర్శలు వస్తుండగా



దీనికి భిన్నంగా కేసీఆర్, కేటీఆర్ లు మంత్రిని తమ జగదీశుడిగా కొనియాడుతూ వచ్చారు.ఈ పరిణామాలతో ప్రతిసారి కూడా కేసీఆర్‌కు,మంత్రికి మధ్య దూరం పెంచాలని చూస్తున్న వారు నవ్వుల పాలు కావాల్సిందే తప్ప వారి బంధం విడదీయరానిదని మంత్రి వర్గీయులు అభిప్రాయపడుతున్నారు.మీడియా డిబేట్ లలో రూమర్ల గురించి మంత్రి జగదీశ్‌రెడ్డిని హంపిలో ఏం జరిగిందని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసే ప్రయత్నం చేశారు.అదే ఘాటుగా మంత్రి స్పందిస్తూ కేసీఆర్‌కు మినిటూమినిట్ ఎక్కడ ఏం జరిగినా తెలుస్తుందన్నారు. ఎవరెన్ని ఎత్తుగడలు వేసిన ఊహాజనీతాలను 'నిజం' చేయలేరని వాటిని కొట్టిపారేశారు.పిచ్చికలలు కనడం మాని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మసులుకోవాలని ఆయన హితవు పలికారు.భూమి-ఆకాశం వున్నంతకాలం తమను వీడదీయడం ఎవరి తరం కాదని కేసీఆర్‌తో ఉన్న తన బంధాన్ని మంత్రి చెబుతుంటారు.ఏదిఏమైనా ఎన్ని సమస్యలు వచ్చినా చిరునవ్వుతో స్వీకరిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం అభివృద్ధి దిశగా దృష్టి సారిస్తూ మంత్రి ముందుకు సాగుతున్నారు.



టీఆర్ఎస్ ఆవిర్భావం నుండి కేసీఆర్‌తోనే జగదీశ్‌రెడ్డి

• నమ్మకం,ఉద్యమ నేపథ్యం సానుకూలత

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి నమ్మకం గా పనిచేస్తూ ఆనాటి ఉద్యమ నేత నేటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు పట్ల వినయ విధేయతలు తో కలిగిన గుంట కండ్ల జగదీశ్వర్‌రెడ్డి. ముఖ్యమంత్రి కేసీఆర్ జగదీష్ రెడ్డి పట్ల ఉన్న అభిమానాన్ని రెండుసార్లు ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రి పదవి ఇచ్చి చాటుకున్నారు. 2014 జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం తో పాటు ఏర్పడిన తెలంగాణ తొలి కేబినెట్లో ఉమ్మడి జిల్లా నుండి పూర్తి ప్రాతినిధ్యం వహించిన జగదీశ్ రెడ్డి రెండో కేబినెట్లో సీఎం కేసీఆర్ మళ్లీ అవకాశం కల్పించడం విశేషం. గత



ప్రభుత్వంలో మొట్టమొదటిసారిగా విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తర్వాత విద్యుత్ శాఖ తో పాటు ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ మంత్రిగా పని చేసిన విషయం తెలిసిందే. 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా జగదీష్ రెడ్డి కి మంత్రి పదవి లభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన విద్యుత్ శాఖ మంత్రిగా పని చేస్తున్నారు. ప్రధానంగా సూర్యాపేట జిల్లా నాగారం మండల కేంద్రానికి చెందిన గుంట కండ్ల చంద్రారెడ్డి, సావిత్రమ్మ ల కుమారుడైన జగదీష్ రెడ్డి 18 -7 -1965 లో జన్మించారు. ఆయన బి ఏ, బి ఎల్ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారు. ఆయనకు భార్య సునీత, కుమారుడు వేమన్ రెడ్డి, కూతురు లహరి ఉన్నారు.

ఈ క్రమంలో 2001 లో టిఆర్ఎస్ ఆవిర్భావం నుండి పార్టీలో కొనసాగుతూనే పార్టీ అధినేత కేసీఆర్కు అత్యంత సన్నిహితుడిగా ఎదిగారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ,అధికార ప్రతినిధిగా, పొలిట్బ్యూరో సభ్యుడిగా పని చేశారు. 2001 నుండి ఎన్నికలు, ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. 2009లో హుజూర్నగర్ నుండి పోటీ చేసి ఓటమి చెందిన విషయం తెలిసిందే. కాగా 2014 ,2018 ఎన్నికలలో వరుసగా రెండుసార్లు సూర్యాపేట అసెంబ్లీ నుండి ఎన్నికయ్యారు .కెసిఆర్ తొలి క్యాబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం చివరి వరకు విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రిగా కొనసాగుతూ గృహాలు, పరిశ్రమలతోపాటు వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా అందించి అందరి మన్ననలను పొందారు. 2013లో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు అందుకొని గత ఎన్నికల్లో ఆరు స్థానాలలో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసిన జగదీష్ రెడ్డి 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 10 స్థానాలలో అభ్యర్థుల విజయంలో భాగస్వామ్యం అయి కాంగ్రెస్



కంచుకోటను బద్దలు కొట్టారు.అనంతరం జరిగిన పరిణామాలతో మిగిలిన రెండు నియోజకవర్గాల్లో కూడా విజయం సాధించి మొత్తంగా 12 నియోజకవర్గాల్లో బి.ఆర్.యస్ ఎమ్మెల్యేలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ప్రధానంగా దీని వెనక జగదీష్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ పెద్దన్న పాత్ర పోషించారు. ప్రభుత్వంలో పూర్తి కాలం మంత్రిగా పని చేస్తూ మచ్చలేని పాలన అందించిన ఘనత జగదీష్ రెడ్డి కి దక్కింది. అదేవిధంగా కేసీఆర్కు విధేయుడిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ఉమ్మడి జిల్లా అంతా పర్యటిస్తూ అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారు. ఈ క్రమంలో విధేయత తో పాటు కేసీఆర్, కేటీఆర్ ల పట్ల జగదీష్ రెడ్డి కి ఉన్న నిబద్ధత, ఉమ్మడి జిల్లా పై ఉన్న పట్టును సాధించారు.

మారిన సూర్యాపేట జిల్లా ముఖచిత్రం

• ఉరుకులు పెడుతున్న అభివృద్ధి
• కలలు సాకారం చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

60 ఏండ్లలో గత పాలకులు చేసిన అభివృద్ధిని పదేళ్లలోనే మించిన వైనం... ప్రత్యేక రాష్ట్ర అవతరణ అనంతరం ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషి. చివరగా జిల్లా ఏర్పాటుతో కన్న కలలు సాకారం. ఇంతటి పోరాటాలతో ఏర్పాటు చేసుకున్న జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిలో నిలపడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తూ మంత్రి జిల్లా ముఖచిత్రంపై చెరగని ముద్ర వేశారు.

మరో వందేళ్ళ గడిచినా ప్రస్తుతం జరిగిన అభివృద్ధిని ప్రతీ ఒక్కరు మరిచిపోకుండా ఉండేలా ప్రణాళికలు రచించి జిల్లా రూపు రేఖలపై తన ఛాయాచిత్రాన్ని లిఖించుకున్నారు. ఆయనే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సుమారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వేల కోట్ల రూపాయలను సూర్యాపేట జిల్లాకు మంజూరు చేయించుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ సూర్యాపేట నియోజకవర్గంపై చెరగని ముద్రను వేశారు. ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తూ భానువుల సిగలో రత్నాల వంటి కార్యాలయాలను ప్రజల మనసులో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్ల పాలన జరిగిన అభివృద్ధిని కేవలం తొమ్మిదిన సంవత్సరాలలో అధిగమించడమే కాకుండా మరో 50 ఏళ్ళ పరిపాలన ముగిసిన తన పేరు మరిచిపోని విధంగా అభివృద్ధి చేసి సూర్యాపేటను సుందరంగా తీర్చిదిద్దారు. గడచిన కాలంలో జిల్లాలో 34 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తెప్పించి జిల్లా అభివృద్ధిలో తన పాలనను ప్రజల హృదయాలలో సుస్థిరం చేసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలను, అధికారులను సమన్వయం చేసుకుంటూ, భానుపుల ముఖచిత్రం పై చెరిగిపోని జ్ఞాపకాలను ప్రతిష్టించారు.వ్యవ వసాయ రంగంలో రైతు బంధు పథకం ద్వారా జిల్లాలోని 2, 64,787 మంది రైతులకు 6, 30, 468 ఎకరాల కు పది విడుదలుగా 2,721



కోట్ల రూపాయలు పంపిణీ చేయించారు. రైతు రుణమాఫీ పథకం ద్వారా జిల్లాలో 1,75, 192 మంది రైతులకు 7032 రోట్ల రుణాలను మాఫీ చేయించారు. వ్యవసాయ యాంత్రీకరణు పథకం ద్వారా 887 మంది రైతులకు 90 కోట్ల వ్యయంతో 6390 సబ్సిడీ ట్రాక్టర్లు, 8177 ఇతర యాంత్రికరణ పనిముట్లు పంపిణీ చేశారు. రైతు బీమా పథకం ద్వారా 3314 మంది రైతులకు 165.70 కోట్ల రూపాయలు నామిని ఖాతాలలో జమ చేయించారు. రైతు వేదికలను 18.4 కోట్ల వ్యయంతో నిర్మించారు. సూక్ష్మ నీటి పారుదల పథకం కింద 2,795 మంది లబ్దిదారులకు బిందు సేద్యం పరికరాలను 18.6 కోట్ల రాయితీలు, ఆయిల్ ఫామ్ పంటలపై 176 మంది రైతులకు మూడు కోట్ల రాయితీ, సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకం కింద 2,612 మంది రైతులకు 3.53 కోట్ల రాయితీ, రాష్ట్రీయ



కృషి వికాస్ యోజన కింద 27 మంది లబ్ధిదారులకు 1,82 కోట్ల రాయితీ, పాలీ హౌస్ విభాగంలో 1మంది రైతులకు 5.82 కోట్ల రాయితీ, పట్టు పరిశ్రమ విభాగంలో 83 మంది లబ్ధిదారులకు 32 లక్షల రాయితీ, మంజూరు చేయించారు. 'గొర్రెల పంపిణీ పథకంలో 215.36 కోట్లతో మొదటి విడత గొర్రెల పంపిణీ చేపట్టగా రెండో విడతలో 2001.66 కోట్లు సెప్సడీ రూపంలో ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. జిల్లాలో 2016 నుండి 22 వరకు 19.03 కోట్ల చేప పిల్లలను, ఒకటి పాయింట్ 85. కోట్ల బియ్యంతో 68 లక్షల మంచినీటి " రొయ్యలను పంపిణీ చేశారు. మత్స్యరంగ అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు ఉపకారణాలను పంపిణీ చేయగా ప్రమాద బీమా పథకం ద్వారా 18 మంది మత్స్యకారులకు 80 లక్షలు వారి ఖాతాలో జమ చేశారు. వ్యవసాయ మార్కెటింగ్ కోసం 21 కోట్లతో 13 గోడౌన్లను నిర్మించారు, నీటిపారుదల శాఖలో మిషన్ కాకతీయ పథకం ద్వారా నాలుగు విడుత లలో 880 చెరువులను 351,80 రోట్లతో చేయగా మూసి ప్రాజెక్టు ఆధునికరణ కొరకు 38.20 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు శ్రీ రామ్ సాగర్ ప్రాజెక్టు రెండు కింద 400 కోట్ల రూపాయలతో : పసులకు ప్రతిపాదనలు పంపించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టర్లు పరిధిలోని ముత్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ స్కీం ఏర్పాటుకు 11 88.11 కోట్లు, ఇతర లిఫ్టు,కెనాల్ మరమ్మత్తుల కోసం 358.05 కోట్ల పీసులు, ఎత్తిపోతల పనుల మరమ్మతుల నిమిత్తం 0.40 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయి, జీవో నెంబర్ ద్వారా 20 చెక్ డాములకు 124.47 కోట్లు, జీవో నెంబర్ 76 ద్వారా 10 సెప్టెన్లకు 117.20 కోట్లు 1046,27 కోట్ల పనులు పూర్తయ్యాయి. కాలువల మరమ్మతుల కోసం జీవో



నెంబర్ 45 ద్వారా... 108 పనులు జరుగుతుండగా5.70 కోట్ల పసులు పూర్తయినవి. ఇవి కారణంకా మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు. మిషన్ గ్రిడ్ ద్వారా త్రాగునీరు ఇంట్రా విలేజ్ ద్వారా నల్లాల ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరాను అందజేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో 177 ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణం కోసం 11. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తుల 1 కోట్లు, 18 కోసం 2.64 అభివృద్ధి కోట్లు, క్షయ వ్యాధిగ్రస్తుల పోషకాహారం కోసం 10 కోట్లు, పైలేరియా వ్యాధిగ్రస్తుల ఆనారోగ్య నిర్వహణ కోసం 27.64 కోట్లు జమ చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నూతన భవన నిర్మాణం మరమ్మతుల ్న కోసం 62.70 కొట్ల రూపాయలు మంజూరు చేయించారు. రాష్ట్ర వైద్య సర్వీసులు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ నుండి మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ వైద్య కళాశాల మరమ్మతులు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అదనపు అంతస్తు నిర్మాణం. మాత ఇట కేంద్ర నిర్మాణం, బోధన హాస్పిటల్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్ నిర్మాణానికి 485 కోట్లు మంజూరయ్యాయి. 31 నూతన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి 1.16 కోట్లు, సెంట్రల్ మెడిసిన్స్ స్టోర్ నిర్మాణానికి 3.600 కోట్లు, కెసిఆర్ కిట్ ద్వారా జిల్లాలో 35625 మంది మహిళలకు 14.55 కోట్ల రూపాయలు. విలువ చేసే కిట్లను పంపిణీ చేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా 90,217 మందికి చికిత్స అందించి 214.30 కోట్లు రూపాయలు ఖర్చు చేశారు.





నవతెలంగాణ

మంత్రి జగదీశ్ రెడ్డి రాజకీయ ప్రస్థానం

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలిపొందిన గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజకీయ ప్రస్థానం. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి జగదీశ్‌రెడ్డి పార్టీలో ఉన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభ్యులుగా,సూర్యాపేట ఎమ్మెల్యేగా తెలంగాణ ప్రభుత్వ కేబినేట్ మంత్రిగా 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర మంత్రిగా తొలిసారి, తర్వాత (18 ఫిబ్రవరి 2019) రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా పని చేశారు. ఎస్సీ అభివృద్ధి శాఖ, సహకార శాఖల బాధ్యతలు కూడా తీసుకున్నారు. సూర్యాపేట నియోజకవర్గం నుంచి 2014 లో పోటీ చేసి గెలిచారు. అనంతరం తొలి మంత్రి గా జగదీశ్ రెడ్డి చేశారు. తర్వాత 2018లో రెండోసారి సూర్యాపేట నుంచి పోటీ చేసి గెలిచి మరోమారు మంత్రి పదవి పొందారు.

జగదీశ్ రెడ్డి ప్రస్థానం

సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం నాగారంలో గుంటకండ్ల జగదీశ్ రెడ్డి 1965 జూలై 18న జన్మించారు. తల్లిదండ్రులు చంద్రారెడ్డి, సావిత్రమ్మ. భార్య సునీత. కొడుకు వేమన్ రెడ్డి. కూతురు లహరి వున్నారు. జన్మించారు. జగదీశ్‌రెడ్డి సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర్ డిగ్రీ కళాశాలలో (ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధి) 1985లో బిఏ పూర్తి చేశారు. విజయవాడలోని సిద్దార్థలా కాలేజ్ (నాగార్జున విశ్వవిద్యాలయం పరిధి) నుండి లా చదివారు. లా తర్వాత నల్గొండ జిల్లా కోర్టులో లాయర్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ ప్రారంభ సభ్యులులో ఒకరిగా చేరారు.

రాజకీయ ప్రస్థానం

జగదీశ్ రెడ్డి 2001లో సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించబడ్డారు. సిద్దిపేట ఉప ఎన్నికల ఇంచార్జిగా కూడా చేశారు. 2002లో మహబూబ్ నగర్ పాదయాత్ర ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. నాడు జలసాధన (బ్రిగేడియర్) 45 రోజుల పాటు ఆలంపూర్ నుంచి ఆర్డీఎస్ వరకు పాదయాత్ర చేసింది. 2003లో మెదక్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 2004లో సిద్దిపేట ఉప ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించారు. అప్పుడు హరీష్ రావు పోటీ చేసి గెలుపొందారు. 2005లో సదాశివపేట మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించారు. 2006లో కరీంనగర్ లోకసభ ఉప ఎన్నికల ఇంచార్జిగా, 2008లో ముషీరాబాద్, ఆలేరు నియోజకవర్గాల ఉప ఎన్నికల ఇన్‌చార్జిగా, మెదక్ జిల్లా ఇన్‌చార్జిగా వ్యవహరించారు.









సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలానికి చెందిన 26 సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, చందుపట్ల సర్పంచ్ చిన్నం పాండు, బీఆర్ఎస్ నాయకులు పుట్ట వీరేశం, నల్లమాస సత్యనారాయణ గౌడ్, కంకల కిష్టయ్య, జమ్ముల రమేష్, తోటకూరి పరమేష్, ఈర్ల కృష్ణ, గ్రామశాఖల అధ్యక్షులు దంతూరి సత్యనారాయణ గౌడ్, రాసాల శేఖర్ యాదవ్, బాత్క అశోక్ యాదవ్, పాశం మహేష్, పైళ్ళ దేవేందర్ రెడ్డి, రేపాక యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు

నవతెలంగాణ-ఆలేరురూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ కరెంట్ కష్టాలు వస్తాయని మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరుకొప్పుల కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొల్లూరు గ్రామబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. దాన్ని రద్దు చేయడమే ఆ పార్టీ జాతీయ విధానం అన్నారు. కాంగ్రెస్ పార్టీది మూడు గంటల విధానం అయితేబీఆర్ఎస్ పార్టీది మూడు పంటల విధానమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,యువజన విభాగం మండల అధ్యక్షులు ఐలి కృష్ణ ,పాల సెంటర్ చైర్మెన్ దార సురేష్ ,డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

పంటకాలువలు ఇలా..

చివరి భూములకు నీరందేదెలా?



దెబ్బతిన్న కాలువ కట్టలు

కొన్నేండ్లుగా మరమ్మతులకు నోచని వైనం

చివరి భూములకు అందని నీరు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాగార్జునసాగర్ ఎడమకాలువ గట్టు ఆయకట్టుపరిధిలోని పంట కాలువలకు కొన్నేండ్లుగా ఆధునీకరణ మరమ్మతు పనులు చేయకపోవడంతో కాలువల కట్టలు దెబ్బతిన్నాఇయ.కాలువల మధ్యలో కంపచెట్లు, పిచ్చిచెట్లు పెరగడం, కాలువలకు ఇరువైపులా కంపచెట్లు పెరగడం వల్ల కాలువలపై నడిచే పరిస్థితి లేదు.కాలువల ద్వారా చివరిభూములకు నీరందే పరిస్థితి అంతకంటే ఎక్కువ లేదు.ఫలితంగా కాలువల ఆయకట్టు పరిధిలో నిర్దేశించిన పొలాలకు సాగునీరు కొన్నేండ్లుగా అందడం లేదు.ఫలితంగా కాలువల చివరి భూములు బీడు భూములుగా మారుతున్నాయి.కాలువల మరమ్మతులు చేపట్టి ఆయా బ్రాంచి కెనాల్ల కింద ఉన్న ఆయకట్టు సాగయ్యేవిధంగా చూడాలని, ప్రతిఏడాది రైతులు, రైతుసంఘాల ఆధ్వర్యంలో ఎన్నెస్పీ అధికారులకు తెలియజేసినా ఫలితంలేకుండాపోయింది.ప్రభుత్వం కాలువల మరమ్మతులకు కావాల్సిన నిధులను పూర్తిస్థాయిలో సకాలంలో కేటాయించకపోవడం కేటాయించిన నిధులతో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడం అధికారులు, కాంట్రాక్టర్లు చేతివాటం ప్రదర్శించడం మూలంగా ఈ ఏడాది చేసిన మరమ్మతులు వచ్చే సంవత్సరం ఆనవాలు లేకుండా బోతున్నాయి.కొన్నేండ్లుగా చివరి భూముల రైతులు నీటి ఎద్దడిని ఎదుర్కొని ఇబ్బందులు పడ్డారు.ఈ కాలువల ద్వారా వచ్చే నీటిని ఆయకట్టు చివరిరైతులు నమ్ముకోకుండా లక్షల రూపాయలు వెచ్చించి బోర్లు బావులు పైపులైన్లు ఏర్పాటు చేసుకుని తమ పంటలను సాగు చేసుకుంటున్నారు.పెట్టుబడుల కోసం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.కొన్ని ప్రాంతాలలో కాలువలపై విద్యుత్‌మోటార్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకుని వ్యవసాయం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.ముఖ్యంగా హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి, శ్రీనివాసపురం, అమరవరం, అంజలిపురం, మఠంపల్లి ,మేళ్లచెర్వు మండలాల పరిధిలోని పలు గ్రామాలు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందకపోవడంతో లిఫ్టులు ఏర్పాటు చేసుకున్నారు.మరికొన్ని ప్రాంతాలలో మిర్చి,పత్తివంటి మెట్టపంటలను సాగు చేసుకుంటున్నారు.డిజైన్ ప్రకారం ముక్త్యాల బ్రాంచ్‌కెనాల్‌కు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా ఏనాడూ 1400 మించి నేరు విడుదల కాలేదు.కాలువలు సక్రమంగా లేకపోవడంతో పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయలేకపోతున్నారు.ప్రతిఏడాది సాగర్‌నీటి విడుదల ఆగిపోయిన తర్వాత కాలువలకు చేయాల్సిన మరమ్మతుల గురించిఅధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించి సకాలంలో నిధులు మంజూరై మరమ్మతులు చేపట్టినట్లయితే కాలువల పనుల్లో నాణ్యత పెరిగి కొంతకాలం వరకు ఇబ్బందులు లేకుండా ఉంటాయి. ఆ విధంగా కాకుండా కాలువల విడుదలకు 15 నుండి 20 రోజుల ముందు కొన్ని సందర్భాలలో కాలువల నీరు విడుదలైన తర్వాత చేస్తున్న నాసిరకం మరమ్మతుల వల్ల ఎటువంటి ఉపయోగం లేకుండా పోతుంది.కాలువల మరమ్మతులతో మొదటి నుండి జరుగుతున్న అద్దూఅదుపూలేని అవినీతి వల్ల పనుల్లో నాణ్యతా ప్రమాణం లేకపోవడం వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరడం లేదు.ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కింది స్థాయి అధికారుల పెచ్చుమీరిన అవినీతిమూలంగా సమస్యలు పరిష్కారం కావడం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం కాలవల మరమ్మతులకు వెంటనే కావాల్సిన నిధులను విడుదల చేసి అవినీతికి అవకాశం లేకుండా కాలువల మరమ్మతులు పూర్తి చేసి ఆయకట్టు చివరి భూముల రైతులకు నీరందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

- కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బొంగారాల నర్సింహ, బీఆర్‌టీయూ జిల్లా నాయకులు అవుట రవీందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ భవనంలో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థల మొత్తం పూర్తిగా ప్రయివేటుపరం చేస్తూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం వల్ల రిజర్వేషన్లు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఆగస్టు 9వ తేదీన క్విట్ ఇండియా దినోత్సవ స్ఫూర్తితో పెద్ద ఎత్తున పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మి నారాయణ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, ఏఐటీయూసీ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, ఎండీ.సయీద్, డీ.వెంకన్న, సీఐటీయూ నాయకులు బీ. నగేష్, సలివాజు సైదాచారి, నకరేకంటి సుందరయ్య, పేర్ల సంజీవ, మారయ్య ఐఎన్టీయూసీ నాయకులు ఎండీ.మైనుద్దీన్, నరసింహారెడ్డి, జమాలుద్దీన్ ఐఎఫ్టియు నాయకులు ప్రవీణ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- అదనపు బాధ్యతలతో మానసిక ఒత్తిడి
- ప్రతి గురుకులంలోనూ ఇద్దరు కేర్ టేకర్లను నియమించాలి
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్ వద్ద టీఎస్ యూటీఎఫ్ జిల్లా గురుకులాల ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ జీ. రాంబాబు అధ్యక్షతన సోమవారం నిరసన దీక్షలను చేపట్టారు. ఈ నిరసన దీక్షకు ఎమ్మెల్సీ సంఘీభావం తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయని, ఈ విజయాల వెనుక గురుకులాల ఉపాధ్యాయుల శ్రమ, అంకితభావం ఎంతో ఉందని తెలిపారు. అయినా ఉపాధ్యాయులకు శ్రమకు తగిన వేతనం, కష్టానికి తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. గురుకులాల అన్ని సొసైటీలలో ఏకరూప పరిపాలన అమలు చేయాలని, అన్ని సొసైటీల బోధన సమయాన్ని ఒకే విధంగా ఉండేలా మార్చాలని, అన్ని గురుకులాల్లో బదిలీలు-పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్‌లను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీల నుంచి మినహాయించాలని, కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే, 12 నెలల వేతనం కల్పించాలని, సీఆర్టీల సర్వీస్ రెగ్యులర్ చేయాలని, అన్ని గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాలు, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎం.రాజశేఖర్‌రెడ్డి, జీ.నాగమణి మాట్లాడుతూ.. గురుకులాల ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గురుకులాలలో నాణ్యమైన విద్యకు దోహదపడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి, గురుకులాల నుండి రాధా, శివ, శశిధర్, జ్యోతి బాబు, సంజయ్ కుమార్, మధు, నాగరాజు, ఉపేందర్, సునీల్, వెంకట్, ప్రసాద్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ- బీబీనగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే ఉచిత విద్యుత్ వల్లే వ్యవసాయరంగంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రైతు ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. దేశంలో హర్యానా, పంజాబ్ కంటే ఎక్కువ పంటలు పండించే రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించే 24 గంటల ఉచిత విద్యుత్ వాళ్లనే సాధ్యమైందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరం లేదని కేవలం మూడు గంటలే సరిపోతుందని అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుతో తెలంగాణ రైతులు నడ్డి విరిచి ఆంధ్ర రాష్ట్రాన్నికి కృష్ణా నీటిని తీసుకెళ్తే తెలంగాణకు చుక్క నీరు లేని సమయంలో ఉచిత విద్యుత్ తో రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేసీఆర్‌ది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయాల చైర్మెన్ జడల అమరేందర్, బీబీనగర్ ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్, జెడ్పిటిసి గోలి ప్రణీత పింగళ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మల్లగారు భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మండల అధ్యక్ష ,కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయవాదిగా సుజన

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన కళాసికం సృజన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా నియమితులయ్యారు. 1970లో ఆలేరు పట్టణంలో జన్మించిన సృజన బాల్యమంతా ఆలేరు, కొలనుపాక లో గడిచింది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సృజన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. డిగ్రీ హైదరాబాదులోని బాగ్లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం న్యాయవిద్యను అభ్యసించిన సృజన , కరీంనగర్ ,నిజామాబాద్ జిల్లా జడ్జిగా,హైదరాబాద్ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, జ్యూడిషియల్ అకాడమీ డైరెక్టర్గా, హైకోర్టు రిజిస్టర్ జనరల్ గా పని చేశారు. సాధారణ స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకున్న సుజనకి, ఆమె బాల్యమితులు మిత్రులు, స్థానికులు అభినందనలు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైన సందర్భంగా స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పుట్టగతులుండవు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోల్మంతలపాడు స్టేజి వద్ద ఉన్న రైతు వేదికలో రైతుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. దీన్ని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీపైన తప్పుడు ప్రచారాలు చేస్తుందని, రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మరని, వారికి కనీసం డిపాజిట్లు కూడా రావని తెలిపారు. ఆయా గ్రామాలలో సర్పంచులు రైతులు రైతుల వద్దకు వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టినటువంటి అభివృద్ధి పనుల పైన అవగాహన కల్పించాలని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రైతుల వ్యతిరేకి అని, మతిభ్రమించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు రైతులు ప్రజలు ఎవరు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దసురునాయక్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, నేనవత్ రాంబాబునాయక్, మాడుగుల యాదగిరి, ఎలిమినేట్ సాయి, ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



వినోద్ రెడ్డి అకాల మృతి పార్టీకి తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

సీపీఐ(ఎం) నాయకులు,గుజ్జ ఎంపీటీసీ దోడ వినోద్ రెడ్డి అకాల మృతి పార్టీకి, ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీనివాస చారి అధ్యక్షతన నిర్వహించిన వినోద్ రెడ్డి కి సంతాపం తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినోద్ రెడ్డి రెండుసార్లు మండల కమిటీ సభ్యునిగా డీవైఎఫ్ఐ నాయకులుగా ప్రజా ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ప్రజా నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మరింత పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుంటూజు శ్రీనివాసచారి,మండల కమిటీ సభ్యులు చింతకాయల నరసింహ,సురవి కృష్ణ, జనిగల నరసింహ, ఉప్పలపల్లి బాలకృష్ణ, కొంగర మారయ్య, బిక్షపతి గుత్త గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ విద్యావంతుల ఐక్య వేదిక మండల అధ్యక్షునిగా సాయి యాదవ్

నవతెలంగాణ -బీబీనగర్

యదవ విద్యవంతుల ఐక్య వేదిక మండల అధ్యక్షుడిగా మండలం లోని రావపహేడ్ గ్రామానికి ఎరసాని సాయి యదవ్‌ను ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ ప్రకటించారు. సోమవారం సాయి యాదవ్ కు నియామక పత్రాన్ని అందజేశారు.



నీటి పారుదలపై ప్రభుత్వ విప్ సునీత సమీక్ష

నవతెలంగాణ -ఆలేరుటౌన్

జనగామ జిల్లా నవాబ్పేట రిజర్వాయర్ నుండి అశ్వరావు పల్లి రిజర్వాయర్, వాటి కాలువల ద్వారా ఆలేరు నియోజకవర్గం లోని గుండాల మండలంలోని చెరువులు కుంటలను నింపుట కొరకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆమె నివాసంలో సోమవారం ఇరిగేషన్ అధికారులు ఎస్సీ సుధీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాసాగర్, కాంట్రాక్టర్ ధనుంజయ , నేటి పారుదల స్థితిగతులపై సమీక్షించారు. తగు సూచనలు చేశారు.

లక్ష్మాపురం మూసీ నది నుండి ఇసుక అక్రమ రవాణా

నవతెలంగాణ- రామన్నపేట



బంగారానికి విలువ ఉందంటారందరూ కానీ బంగారాన్ని తలదన్నే వస్తువులు రామన్నపేటలో లభిస్తున్నాయి. రామన్నపేట మండలంలోని మూసి నది ప్రవహించే పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో ఇసుక బంగారం కంటే ఎక్కువ విలువైపోయింది. దీంతోపాటు మట్టి కూడా దొరకకపోవడంతో అదికూడా బంగారంగా మారింది. అక్రమార్కులు ఇసుకను, మట్టిని అక్రమ రవాణా చేస్తూ లక్షలాది రూపాయలు పోగేసుకుంటుకున్నారు. అధికార పార్టీ నాయకుల ఆశీర్వాదం ఉంటే చాలు నీరు శంకులో పోస్తే తీర్థమైనట్లుగా అన్ని మాఫే, ఎవ్వరు పట్టించుకోరు, ఎవరు దరిదాపుల్లోకి కూడా రారు అనే దీమా వ్యక్తం అవుతుందని విమర్శలు వస్తున్నాయి. దీంతో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. మండలంలోని లక్ష్మాపురం గ్రామం నుండి నెల రోజులుగా ఇసుకను ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు గాని తీసుకోవడం లేదు. వారి ట్రాక్టర్ వేగానికి అదుపు కూడా లేకుండా పోయింది. ట్రాక్టర్ చప్పుడును విని భయంతో దూరంగా వెళ్లిపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా వీడియోలు, ఫొటోలు తీసిన డోంట్ కేర్ అన్నట్లుగానే చూపులు చూస్తూ మీరేం చేస్తారు అన్నట్లుగానే వ్యవరిస్తున్నారు. పోలీస్ స్టేషన్ ముందు నుండి ట్రాక్టర్లు వేగంగా వెళుతున్నా పట్టించుకునే వారి కనిపించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఈ విషయమై పోలీసులను, రెవెన్యూ అధికారులను వివరణ కోరగా

తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, గత నాలుగు నెలలుగా ఒక్క ఇసుక ట్రాక్టర్ కూడా అనుమతి ఇవ్వలేదని, పేర్కొన్నారు. ఆ రవాణా గురించి మాకు తెలియదని, గత వారం రోజుల క్రితం రెండు ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసామని, అలాంటి ఇసుక ట్రాక్టర్లు కనిపిస్తే మాకు, 100 నెంబర్ కు డయల్ చేసి వేగంగా సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

నేడు మూసీ నీటి విడుదల

నవతెలంగాణ-కేతేపల్లి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టు అయిన మూసి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండడంతో, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశ అనుసారం ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయ సాగుకు మంగళవారం రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు మూసి కుడి, ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయనున్నట్టు డీఈఈ భద్రు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీటిని నాలుగు విడతలుగా ఆరుతడి పద్ధతిలో విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఆయకట్టు రైతులు మూసి నీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

దొంగ అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని అవంతీపురం మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం మీటింగ్లో పిక్ పాకెట్ చేసిన జేబు దొంగను పోలీసులు అరెస్ట్ చేసినట్టు రూరల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. సోమవారం నిందితుడిని కోర్టులో హాజరు పర్చినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నందిగామ గ్రామానికి చెందిన దాసరి బాజీ జనసంచారంలో దొంగతనం చేస్తుండగా పట్టుకున్నట్టు పేర్కొన్నారు. అతని వద్ద 8 వేల రూపాయల నగదును రికవరీ చేసినట్టు చెప్పారు.

న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదు

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున


నకిరేకల్

నవతెలంగాణ-నకిరేకల్

గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మె పట్ల వివక్ష తగదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాష్ట్రంలో 12,769 గ్రామాలలో 50 వేల మంది పంచాయతీ సిబ్బంది ఎండనక, వాననక, చలిలో సైతం ప్రజలకు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వీరిలో నూటికి 80 శాతం మంది దళితులను వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం జీపీ జేఏసీని చర్చలకు ఆహ్వానించి సమస్యలు పరిష్కరించి సమ్మెను


నార్కట్‌పల్లి

విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక కృష్ణ, నాయకులు ఏర్పుల రాజేశ్వర్, వంటపాక వెంకటేశ్వర్లు, సాకుట్ల నరసింహ, ఒంటెపాక నాగార్జున, గ్రామపంచాయతీ కార్మికులు సైదులు, శ్రీశైలం, సైదులు, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మమ్మ, యశోద పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పేర్కొన్నారు. నార్కట్‌పల్లిలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులందరికి కనీస వేతనం అమలు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గ్రామ పంచాయితీ కార్మికుల డిమాండ్ల పరిష్కారం కోసం చేపడుతున్న సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ ఆయన సమ్మెకు సంఘీభావం తెలిపి


మిర్యాలగూడరూరల్

మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బుచ్చయ్య వీరయ్య, దావీద్, సైదులు, ఎసు, శివ, మల్లయ్య నారాయణ రెడ్డి, మల్లయ్య, ముతమ్మ, సైదమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : న్యాయంగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వ వివక్ష తగదని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్మికుల అధ్వర్యంలో చేపట్టిన 12 వ రోజు నిరవధిక దీక్ష కార్యక్రమానికి సోమవారం అయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు తక్కలపల్లి ఏసుబాబు, బొల్లంపల్లి పాపారావు, జిల్లా నాయకులు దున్న అచ్చాలు, శివకుమార్, కొత్త రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారిగడ్డ నుంచి చండూరు వరకు బైక్ ర్యాలీ

చండూరు : గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని బంగారిగడ్డ నుండి చండూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సోమవారం చండూరు కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల 12వ రోజు సమ్మెకు చేరుకుంది. ఈ సందర్భంగా


చండూరు

ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, సీఐటియూ మండల కన్వీనర్ మొగుదల వెంకటేశం, ఏర్పుల సైదులు, నాంపల్లి శంకరయ్య,నరసింహ, నాగార్జున,


చిట్యాలటౌన్

గ్రామపంచాయతీ కార్మికులు సైదులు, శ్రీశైలం, సైదులు, లక్ష్మమ్మ యశోద, బొమ్మర బోయిన పుష్పలత, ధోటి సునీత, నారపాక కళమ్మ, దుబ్బాక నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

చిట్యాలటౌన్ : నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం


మిర్యాలగూడ

ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. చిట్యాల పట్టణంలో జీపీ కార్మికుల సమ్మెలో ఆయన సోమవారం పాల్గొని మాట్లాడారు. సమస్యలను డిమాండ్లను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య దళిత ఎమ్మెల్యేగా ఉండి.. గ్రామపంచాయతీలో పనిచేస్తున్న దళిత కులాలకు చెందిన కార్మికులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కారంలో జోక్యం చేసుకోకుండా ప్రభుత్వంతో మాట్లాడకుండా, సమ్మె చేస్తున్న కార్మికులను కన్నెత్తి చూడకుండా వారిని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ రేపు నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిని చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వలిగొండ లింగయ్య ,మహంకాళి బాలమ్మ,మల్లమ్మ.. యాదయ్య, బిక్షం, గణేషు,. రాములు.,యాదయ్య.. స్వామి. కార్మికులందరూ పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగిస్తామని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జేఏసీ జిల్లా ప్రచార కార్యదర్శి ఇరిగి ఎల్లేష్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో


నల్లగొండలో...

కార్యాలయం ముందు 12వ రోజు నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వడ్డేపల్లి యాదయ్య, చింతకింది భద్రయ్య, దున్న అనిల్‌కుమార్, వాణి, కళావతి, నవనీత, రాములు, భాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో...

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పిఆర్సి జీవో 60 ప్రకారం 19 వేల కనీస వేతనాలు అమలు చేయాలని లితెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6 నుండి జరుగుతున్న నిరవధిక


తిప్పర్తిలో...

సమ్మె 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా సోమవారం తిప్పర్తి మండలం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ


చిట్యాలటౌన్

కార్యక్రమంలో సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, పైనం మల్లయ్య, శ్రీనివాసాచారి, వెంకటమ్మ, ప్రమీల, బుజ్జమ్మ, పీరయ్య, మర్తమ్మ, వజ్రమ్మ సైదమ్మ, జానమ్మ, అంజమ్మ, పరమేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు చిట్యాల జర్నలిస్టులు సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రోజున సమ్మెలో భాగంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్టు శ్రీనివాస్ తెలిపారు.

డంపింగ్ యార్డులను తలపిస్తున్న గ్రామాలు



నవతెలంగాణ-నాంపల్లి

గ్రామపంచాయతీ కార్మికులు తమ వేతనాల పెంపు, సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె నేటికీ 13 వ రోజుకు చేరుకుంది. గ్రామాలలో చెత్త ఎత్తే వారు, రోడ్లు ఊడ్చేవారు, మురికి కాలువలు తీసేవారు లేక ఎక్కడ చెత్త అక్కడే ఉండి మురికి కాలువలు నిండిపోయి గ్రామాలు మురికి కూపాలుగా మారి డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి. నాంపల్లి మండలంలో పంచాయతీ కార్మికుల సమ్మె కారణంగా చెత్త ఎత్తే వారు లేకపోవడంతో గత రెండు వారాలుగా రోడ్లపై చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టిన నాటి నుండి రెండుసార్లు సంత జరగడంతో అంగడి బజారులో సంత జరిగిన ప్రదేశంలో కుళ్ళిపోయిన కూరగాయలు పారవేయడంతో కంపు వాసన కొడుతూ ఈగలు గుప్పుమంటున్నాయి. సంత జరిగే ప్రాంతంలోని దేవాలయం ఉండడంతో భక్తులు దేవాలయానికి రావడానికి కూడా భయపడుతున్నారు. వ్యాపార సముదాయాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోయి ప్రజలు తిరగలేని పరిస్థితి ఏర్పడింది. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండగా దానికి తోడుగా గ్రామాలలో చెత్త ఎత్తే వారు లేకపోవడంతో డ్రైనేజీ కాలువలు తీసేవారు లేకపోవడంతో దోమలు ఈగలు ఎక్కువ అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించాలి

నాంపల్లి చంద్రమౌళి (ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు)



పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి వారితో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం దిశగా ఆలోచించాలి. ఎక్కువ కాలం సమ్మె కొనసాగితే గ్రామాలు మురికి కూపాలుగా మారి ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. కార్మికులు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కావు వారి కుటుంబాలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కావలసిన వేతనాలను పెంచాలని కోరుతున్నారు. అందరికంటే ముందుగా మేలుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న వారి సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో స్పందించి పరిష్కరించాలి.

కంపువాసన కొడుతుంది

పూల మంగమ్మ (నాంపల్లి)



అంగడి బజారులో మురిగిపోయిన కూరగాయలు, చెత్త కుప్పలు ఎత్తే వారు లేక కంపు వాసన కొడుతున్నాయి. ఇక్కడ కనీసం నిలబడలేక పోతున్నాము. ఈ దారిలో పోవాలన్నా పోలేక పోతున్నాము. దోమలు, ఈగలు గుప్పుమంటూ దుర్గంధం వెదజల్లుతున్నది. రోగాలు వచ్చే అవకాశం ఉన్నది. అధికారులు గ్రామంలో అన్ని వీధులను శుభ్రం చేయించి, మురికి కాలువలను తీయించి ప్రజల ఆరోగ్యాలను కాపాడండి.

కూలీలను అడ్డుకున్న జీపీ కార్మికులు

- కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గత పది రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు విధుల్లో పాల్గొనకుండా రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నారు. కొండమల్లేపల్లి పట్టణంలో వీధులను శుభ్రం చేసేందుకు సంబంధిత అధికారులు సోమవారం ఇతర గ్రామాల నుంచి


కూలీలను తీసుకొచ్చి రోడ్లను శుభ్రం

చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న కార్మికులు ఆగ్రహించిన కూలీలను అడ్డుకున్నారు. అడ్డుకున్న కార్మికులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మేము సమ్మెలో ఉంటే పోలీసులు వచ్చి కార్మికుల అరెస్టు చేయడం సరికాదని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

సైనికుని భూమిని కబ్జా చేసిన పోలీస్

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు
- న్యాయం చేయాలని బాధితులు వేడుకోలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఖాళీ భూమి కనిపిస్తే కబ్జా...అది పట్టా భూమినైనా...ప్రభుత్వ భూమినైన...సరే....కబ్జా చేయడమే పని.....దీనికి పాలకులు..అధికారులు వత్తాసు పలుకుతారు.. ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో బాధితులు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన మేక రవి కిరణ్ ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా పనిచేస్తున్నారు. అతని నాయనమ్మ మేక సీతమ్మ పేరుమీదతో వారసత్వంగా వచ్చిన భూమి మిర్యాలగూడ పట్టణంలోని సంతోషనగర్‌లో సర్వే నెంబర్ 874లో 160 గజాల ఇంటి ఖాళీబ్ స్థలం ఉంది. అతను ఈ జులై 4 న అతని భార్య అయిన మేక జమునకు గిఫ్ట్ డీడీ రిజిస్ట్రేషన్ చేశారు. స్థలం పక్కనే ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పోలీస్ ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. తన ఇంటి పక్కనే ఉన్న ఆ స్థలం అమ్మాలని అనేక మార్లు స్థలం యజమానులకు ఫోన్లో సంప్రదించారని, వినక పోతే తమను బెదిరించారని తెలిపారు. స్థలం అమ్మకపోవడంతో మా ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని బాధితులు పేర్కొన్నారు. ఆ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామని అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారన్నారు. ఆ సమయంలో ఆ ఏఎస్ఐకు ఎలాంటి డాక్యుమెంట్లు, అనుమతులు లేవని తేల్చారని అయినప్పటికీ అక్రమ కట్టడాలు కూల్చేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతితులను కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థలం తక్కువ ధరకు అమ్మాలని, లేకపోతే కబ్జా చేస్తానని గతంలో అనేకసార్లు ఫోన్లో బెదిరించారని ఆ వివరాలు అన్నీ కాల్ రికార్డింగ్ ఉన్నాయని తెలిపారు. నన్ను ఏమి చేయలేరని నేను ఏఎస్ఐని నన్ను ఎవరు ఏమి చేయలేరని, ఎక్కువగా మాట్లాడితే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తానని బెదిరిస్తున్నాడని వాపోయారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఎస్పీ, కలెక్టర్, డీఎస్పీ, సీఐలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు అతనికి మద్దతు తెలపడం వల్ల మాకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా భూమిని కబ్జా చేసిన ఏఎస్ఐ ప్రభాకర్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకుని మాకు మా భూమి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.



'మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం'

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో కృష్ణా జలాలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కృష్ణా జలాలను అందించకపోతే త్వరలో మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలతో కలిసి ముట్టడిస్తామని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ధైద రవీందర్ హెచ్చరించారు. సోమవారం రోడ్డు విస్తరణలో పగలగొట్టిన మిషన్ భగీరథ పైప్ లైన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్లు పగలగొట్టి నాలుగు నెలలవుతున్న పట్టించుకునే పరిస్థితి లేకపోవడం దుర్మార్గం అన్నారు. దీంతో ప్రజలు కెమికల్ కలిపిన నీరు తాగి అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పైపులైన్లు మరమ్మత్తు చేసి కృష్ణ జలాలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు ఎండీ.యూసుఫ్, సతీష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కొత్త వంతెనపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం నాగార్జునసాగర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ సురేస్ తెలిపిన వివరాలప్రకారం..నాగార్జునసాగర్ హిల్ కాలనీకి చెందిన నాగార్జునరెడ్డి (50) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది సోమవారం ఉదయం కొత్త బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని వెలికితీశామని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



సంజయ్‌దాస్‌గౌడ్ పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఈ నెల 18వ తేదీన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సోమవారం వేములవాడ రాజన్న గుడిలో రుద్రాభిషేకం చేసి కోడె మొక్కుగా సమర్పించారు. ఈ సందర్భగా సంజయ్‌దాస్ జగదీశ్‌రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని దర్శించుకున్నారు.

శివాజీకి ఆర్థిక సాయం



- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల పరిధిలోని పొట్టివాని తండా గ్రామంలోని ఐఐటీ నిట్‌లో అల్ ఇండియా 196వ రాంక్ సాధించిన రమావత్ శివాజీకి పై చదువుల స్పందన కోసం ఇబ్బందిపడుతున్న వారి కుటుంబానికి అండగా దామరచర్ల మండలం దీలావర్ పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు రమావత్ రవి నాయక్ 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం శివాజికి అందజేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ నవతెలంగాణలో అపన్నహస్త కోసం గిరిజన విద్యార్థి ఎదురు చూపు అనే కథానాన్ని చూసి ఆర్థిక సాయం చేసినట్టు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొట్టివాని తండా ఉపసర్పంచ్ విజయ దశ్రునాయక్, రామావత్ వినోద్ నాయక్, రమేశ్, శ్రవణ్, రాజునాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జైవీర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హాలియా

ఎమ్మెల్యే నోముల భగత్‌పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేసినందుకు నిరసనగా సోమవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు జయవీర్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ట్రాక్టర్లతో ధర్నా చేసి అనంతరం హాలియా మున్సిపాలిటీలోని మెయిన్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేశారు. జానారెడ్డి స్వస్థలానికి చెందిన అనుముల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు లారీలలో పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తూ వ్యాపారం చేసేవారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో సాండ్ టాక్సీని అమల్లోకి తీసుకొచ్చి ప్రభుత్వానికి ఆదాయంతో పాటు పేద ప్రజలకు కూడా ఉపాధి కలుగుతుందని, దీన్ని జీర్ణించుకోలేక రాజకీయంగా లబ్ధి పొందాలనే దురుద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేతో పాటు అనుముల గ్రామానికి చెందిన ప్రజలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. జయ వీర్‌రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ సుధాకర్, ప్రసాద్ నాయక్ దుర్గారావు, జింకల ప్రసాద్, జానపాటి శ్రీను, ఈదయ్య జానపాటి సైదులు, మహేష్ ,సాయి, గ్రామ మహిళలు నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెరిగే ధరలకు హద్దు లేదు..

కేంద్ర పాలకులకు బుద్ధి లేదు

- ధరలు అదుపు చేయడంలో విఫలమైన పాలకులు
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రతిరోజు ధరలు పెరుగుతూనే ఉన్నాయి. సామాన్య ప్రజలు లబోదిబోమంటూనే ఉన్నారు. పెరిగే ధరలకు హద్దే లేదు.. కేంద్ర పాలకులకు బుద్ధి లేదు. అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి విమర్శించారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద ఐద్వా ఆధ్వర్యంలో కూరగాయలతో నిరసన తెలియజేసి ధరలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ టమాటా 140 రూపాయలు, కేజీ కూరగాయలు 80 నుంచి 100 రూపాయల వరకు పెరిగిపోయినప్పటికీ ధరలు అదుపు చేయడంలో చిత్తశుద్ధి లేని పాలకులు ప్రజలపై భారాలు మోపుతున్నారని, కార్పోరేట్ దోపిడీదారులకు దేశాన్ని దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గులేని పాలకుల తీరు ప్రజలు గమనించాలని కోరారు. ఎన్నికల అప్పుడు ఒక మాట ఎన్నికల తర్వాత తన మాట అన్నట్లుగా నేడు పెరుగుతున్న ధరలతో కొనలేని తినలేని పరిస్థితులు దాపురించాయని, ఏమికొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదన్నారు. ధరలు ఇట్లా పెరగబట్టే నాగులో నాగన్న ధరల మీద మన్ను పొయ్య నాగులో నాగన్న పాలించే పాలకులు నాగులు నాగన్న మన నడ్డి విరగొట్టే నాగులో నాగన్న అన్న చందంగా తయారయిందని ప్రజలు పాలకులకు బుద్ధి చెప్పడం తప్ప వేరే మార్గం లేదని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు తుమ్మల పద్మ, సాబేర బేగం, నుస్రత్ ఉన్నిస్సా, పుష్పలత, భార్గవి, గీత,కవిత,నర్మద, కవిత,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వజినేపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి మృతి

నవతెలంగాణ-చింతలపాలెం



అనారోగ్య కారణాలతో వజినెపల్లి సర్పంచ్ నరాల భాస్కర్‌రెడ్డి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వజినేపల్లి సర్పంచ్ నరాల బాల భాస్కర్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిలో సోమవారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో మృతి చెందాడని, మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

భవన నిర్మాణకార్మికుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం

నవతెలంగాణ-మోతె



భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు 52 రకాల పరీక్షలు వైద్యసిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ మండల అధ్యక్షులు ఒగ్గు సైదులు, వైద్యాధికారి నజీర్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



'దళితబంధు'ను పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత ప్రతి నియోజకవర్గానికి 1100 మందికి దళితబంధు ఇస్తామని చెప్పి పట్టించుకోవడంలేదని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటగోపి అన్నారు.సోమవారం పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు లబ్దిదారుల ఎంపికను కలెక్టర్లకు అప్పగిస్తూ మార్గదర్శకాలు జారీ చేసిన వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు.దళితబంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు కూడా సక్రమంగా నిధులు మంజూరు చేయడం లేదన్నారు.2018- 19 నుండి నేటి వరకు కూడా కార్పొరేషన్ రుణాల లబ్దిదారుల ఎంపిక జరిగి యూనిట్లు గ్రౌండింగ్ చేయకపోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దళితబంధులో ఇచ్చిన మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు యోనా,అబ్రహం, గోపి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళలు ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మహిళ సహకార అభివృద్ధి సంస్థ చైర్మెన్ ఆకుల లలిత అన్నారు. సోమవారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో కౌన్సిలర్ కల్లూరి పద్మజ సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా దుర్గాబాయి మహిళా శిశు వికాసకేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 50 మంది (టైలరింగ్ 25) (బ్యూటీషియన్ 25) మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .జనాభాలో సగం ఉన్న మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ కల్లూరి పద్మజ, స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చంద్రకళ,డిస్ట్రిక్ట్ మేనేజర్ అనిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధారాణి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కోట మధు, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్, మామిడి రామారావు, ఖదీర్‌పాషా, గుండెలసూర్యనారాయణ, ఖాజామోయినుద్దీన్, మదార్, మైస రమేశ్ తదితరులు పాల్గొన్నారు.





పెన్‌పహాడ్ ఎస్ఐగా వెంకన్నగౌడ్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల ఎస్ఐగా నర్సింగ్‌వెంకన్నగౌడ్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు.మండలంలోని లింగాల గ్రామబీఆర్ఎస్ యువ నాయకుడు కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో యువకులు ఎస్ఐకు శాలువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామసర్పంచ్ మామిడి వెంకన్న, దాచేపల్లి సుధాకర్, గ్రామ యువతమణిదీప్, నవీన్, యశ్వంత్, చందు,సంతోష్ పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్

నవతెలంగాణ-తుంగతుర్తి

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.సోమవారం మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో కలెక్టర్ పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో పాటల రూపంలో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలన్నారు.భూమి మీద పడిన ప్రతినీటి బొట్టును ఆదా చేయాలని,మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.నీరు నిల్వఉండడం వలన దోమలు వృద్ధి చెందుతాయన్నారు.ఇంటి పరిసరాలలో వంట పాత్రలలో, ప్లాస్టిక్ డబ్బాలలో, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథిబృందం సభ్యులు గంటభిక్షపతి,వేములశ్రవణ్, ఈర్ల సాయి, మాగి శంకర్, చిప్పలపల్లి సుధాకర్, పల్స నిర్మల, నెమ్మాది స్రవంతి, సిర్పంగిరాధ, ప్రియదర్శిని, ఇందిర,పంచాయతీ కార్యదర్శి నజీర్ పాల్గొన్నారు.



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట మండల పరిధిలోని కాసరబాద గ్రామంలోని గ్రంథాలయానికి పలువురు సోమవారం విరాళాలు అందజేశారు.జెడ్పీటీసీ జీడిభిక్షం రూ.5 వేలు, కల్లు కళింగరెడ్డి రూ.1000,రౌతు రేణుకా దేవి దంపతులు రూ.1000 అందజేశారు.విలువైన బుక్స్‌ను కూడా అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుకా నరేష్, లెక్చరర్ కొల్లు శ్రీనివాస్, టీచర్ నారాబోయిన లక్ష్మయ్య, రౌతు రేణుకాదేవి, మోహన్ రావు, జానయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక మల్లు వెంకట నర్సింహా రెడ్డిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 12వేల గ్రామపంచాయతీలలో 50 వేలపైచిలుకు మంది గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తు న్నారన్నారు.వారికి కనీస వేతనం అందడం లేదన్నారు.అత్యధిక మంది ఎస్సీ ,ఎస్టీ ,బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, వారికి కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.రోజుకు 24 గంటలు పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను, ప్రజల అవసరాలను తీరుస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పెరుగుతున్న ధరల వల్ల వచ్చే జీతం సరిపోక పేద గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు మాత్రం రూ.లక్షల్లో పెంచుకుంటున్నారని, నిరంతరం గ్రామాల్లో పారిశుద్య పనులు నిర్వహిస్తున్న సిబ్బంది వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరించడం సమంజసం కాదన్నారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఈఎఫ్, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.పది రోజులుగా వివిధ రూపాలలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్లతో చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ జేఏసీనాయకులతో చర్చలు జరిపి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత, చిన్నపంగ నర్సయ్య, సీఐటీయూ పట్టణ కన్వీనర్ మామిడి సుందరయ్య పాల్గొన్నారు.



గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీహెచ్.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వాణిజ్యభవన్ సెంటర్‌లో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు.గురుకులాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నాలుగు దశల పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు.అన్ని రకాల యాజమాన్యాలలో ఒకే రకమైన పరిపాలన అమలు చేయాలని పేర్కొన్నారు. టీఎస్ఆర్ఈఐఎస్ , జ్యోతిబాపూలే బీసీ గురుకులాలలో బోధనా సమయాన్ని ఇతర సొసైటీలో మాదిరిగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఉండే విధంగా మార్చాలని తెలిపారు.పదోన్నతుల, బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని ,అన్ని సొసైటీలలో నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలని కోరారు.పారిటీ స్కేల్స్ అమలు చేయాలని కోరారు.ఆరోగ్య కార్డులు అందజేయాలని, మెడికల్‌రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రత్యేకంగా కేర్ టేకర్ ,డిప్యూటీ వార్డులను నియమించాలని, సీఆర్టీల సర్వీసు రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు.కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం ,అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే , 12 నెలల వేతనం ఇవ్వాలని,2007లో రెగ్యులర్ అయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసు, పాతపెన్షన్ విధానం వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ఆర్ట్ క్రాఫ్‌డ్రాయింగ్ టీచర్లకు ప్రమోషన్ కల్పించాలని కోరారు.విద్యార్థుల మెస్ చార్జీలపెంపు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని కోరారు. మినీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, సొసైటీ మారిన ప్రభుత్వ సర్వీసు నుండి సొసైటీకి వచ్చిన ఉపాధ్యాయులకు పే ప్రొటెక్షన్ వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు,జిల్లా ఉపాధ్యక్షులు పి .శ్రీనివాసరెడ్డి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, గురుకుల పాఠశాలల కన్వీనర్ భరత్ కుమార్,జిల్లా కార్యదర్శులు ఎం.వెంకన్న, ఆర్.దామోదర్, ఎం.నాగేశ్వరరావు,వి.రమేశ్, బి.ఆడం, వివిధ యాజమాన్యాల బాధ్యులు కృష్ణమూర్తి, డి.రాములు, జావిద్, పటేల్,ఎం.శ్రీనివాస్, సుధాకర్,టి.లక్ష్మీ, సీహెచ్.పుష్పావతి, అనిత, ఆర్.శ్రీను,ఆనంద్, బి.రమేష్, సైదా, కర్నాకర్‌రెడ్డి, యాదయ్య, ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం మీదకు తెచ్చిన వాటర్ ట్యాంక్

- క్రిమీసంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కోదాడరూరల్



శిథిలావస్థకు చెందిన వాటర్ ట్యాంక్ ఒకరి ప్రాణాల మీదకు తెచ్చిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలపరిధిలోని చిమిర్యాల గ్రామంలో గత సోమవారం శిథిలావస్థకు చేరిన వాటర్‌ట్యాంక్‌ను గ్రామపంచాయతీ తీర్మానంతో కూల్చివేశారు.దీంతో ఆ వాటర్‌ట్యాంక్ సమీపంలో ఉన్న ఇంటిపై పడడంతో ప్రహరీ, స్లాబ్ కొంతమేర కూలాయి.దీంతో ఇంటి యజమాని వంకాయలపాటి వెంకట్రావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కాగా ఊరి పెద్దమనుషులు మాట్లాడు కుంటామని చెప్పి ఫిర్యాదును ఉపసంహరింపచేశారు. పెద్ద మనుషులు మాట్లాడినట్టుగా చేయకుండా వారు ఏమి పట్టనట్టుగా వ్యవహరించడంతో మనస్థాపానికి గురై పొలం వద్ద వెళ్లి క్రిమిసంహారకమందు తాగి అత్మా యత్నానికి పాల్పడ్డాడు.దీంతో విషయం తెలుసుకున్న బంధువులు పట్టణంలోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. వంకాయల వెంకట్రావుకు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆయనకు 8 ఎకరాలు ఉండగా వాటిలో మూడు ఎకరాలను ఆరేండ్ల కింద గ్రామంలో ఇంటిని కట్టించుకున్నాడు.ఇంతలో ఇలా జరిగేసరికి ఆవేశంలో ఇలా చేశాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

నియమ నిబంధనలకు విరుద్ధంగా డాంబర్ ప్లాంట్

నవతెలంగాణ-చిలుకూరు

నియమ నిబంధనలకు విరుద్ధంగా డాంబర్ ప్లాంట్ కొనసాగుతున్నదని నారాయణపురం గ్రామసర్పంచ్ తమ్మనబోయిన శంకర్ అన్నారు.సోమవారం మండలంలోని నారాయణపురం గ్రామం ఊరు చివరలోని డాంబర్ ప్లాంట్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.కొన్నిరోజులుగా డాంబర్‌ప్లాంట్‌ను ఇష్టారాజ్యంగా నడపడం వలన అత్యధికంగా పొగ వచ్చి వాతావరణ కాలుష్యం ఏర్పడిందన్నారు.తద్వారా మూడు గ్రామాల ప్రజలకు డాంబర్ ప్లాంట్ దగ్గరలో గల మెట్స్ ఇంజనీరింగ్ కాలేజీ బాయ్స్ అండ్ గర్ల్స్ గురుకుల పాఠశాల విద్యార్థులు వాతావరణ కాలుష్యం వలన అనారోగ్యానికి గురై క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉన్నందున డాంబర్ ప్లాంట్ వారు మొదట చెప్పిన నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారం రోజులలో డాంబర్‌ప్లాంట్ ద్వారా వచ్చే పొగను నీటిద్వారా తిరిగి భూగర్భంలోకి ప్రవేశించే విధంగా నడిపించుకోవాలని తెలిపారు.



సైబర్‌నేరాలపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి



ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు డీఎస్పీ నాగభూషణం, సీఐ శివశంకర్ పర్యవేక్షణలో ఎస్సై వై.ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రజలకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ రామన్‌పిల్లై మాట్లాడుతూసైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే సమాచారాన్ని ఆమోదించవద్దన్నారు. సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరగాళ్ల సమాచారాన్ని తమకు ఇవ్వాలని కోరారు. గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇస్తూ తమ బ్యాంకుల్లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని,అలాగే ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్నారని తెలిపారు.సమాజంలో ఇప్పటికే సైబర్ నేరగాళ్ల వలలోచిక్కుకొని ఎంతోమంది తమ ఆస్తులను పోగొట్టుకొని మోసపోయారని చెప్పారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన లేదా అనుకోకుండా బ్యాంకు ఖాతా నుంచి డబ్బు పోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు డయల్ చేసి సంబంధిత అధికారులకు వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని వివరించారు.అదేవిధంగా వాట్సప్, ఫేస్ బుక్ ఇతరయాప్‌లో వచ్చే అనవసర లింకులు క్లిక్ చేయొద్దని,ఓటీపీ పాస్వర్డ్ ఎవరికి చెప్పవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేశ్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



చికెన్‌వేస్ట్‌తో చేపల పెంపకం

- ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం
- డబ్బు సంపాదించడమే లక్ష్యం
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

కొంతమంది అక్రమార్కులు డబ్బు సంపాదించడమే లక్ష్యంగా చేపల పెంపకాన్ని చికెన్‌వేస్ట్‌తో చేపడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమార్కులకు మంచి బిజినెస్‌గా మారింది.చికెన్ దుకాణాలను ఉన్న చికెన్‌వేస్ట్‌ని, కోళ్లఫారాలలో చనిపోయిన కోళ్ళను తీసుకొచ్చి యంత్రం ద్వారా ముక్కలు చేసి చేపలకు దానాగా వేయడంతో త్వరగా చేపలు పెరుగుతాయి.త్వరగా దిగుబడి రావడంతో అక్రమార్కులు ఈ పెంపకాన్ని నియోజకవర్గంలో అధికంగా చేపడుతున్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని చెరువుల సమీపాలలో కుంటలుగా ఏర్పాటు చేసి ఈ చేపల సాగును సాగు చేస్తున్నారు. ఈ తతంగం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామ శివారులో జరుగుతుంది. పొలం మడులను కుంటలుగా ఏర్పాటు చేసి చేపల పెంపకం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నిర్వహిస్తున్నాడు. క్యాట్ ఫిష్ పెంపకం చేపట్టారని గ్రామస్తులు వాపోతున్నారు.చికెన్ వేస్ట్ చేపలకు ఆహారంగా వేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు.ఈ చేపలు తిన్న వారి పరిస్థితి ఏంటని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఎందుకంటే ఆరోగ్యం ఎంతో హానికరం అని డాక్టర్లు తెలుపుతున్నారు.ఇంత బహిరంగంగా జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి జీవవ్యర్థాలతో ఏర్పాటుచేసిన చేపల పెంపకాలను నిలిపి వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

ఇప్పటి వరకు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మునగాల వ్యవసాయ విస్తరణాధికారి ఉప్పయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 25 వరకు దరఖాస్తు ఫారాన్ని మునగాల రైతు వేదికలో అందించాలని కోరారు.18నుంచి 59 ఏండ్ల వయస్సు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని చెప్పారు.కొత్తగా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు.

ఆగస్టు 3న యాదవ యుద్ధభేరీసభ

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ఆగస్టు 13న హైదరాబాద్‌లో జరిగే యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగే యుద్ధభేరి సదస్సును విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్,యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవులు పిలుపునిచ్చారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్‌గార్డెన్‌లో యాదవ్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో యుద్ధ భేరీ సన్నాహక సదస్సు కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ వైస్‌చైర్మెన్ తండు శ్రీనివాస్‌యాదవ్, యాదవ సంఘం మహిళా నాయకురాలు ఊర గాయత్రిరామ్మూర్తి, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు మాండ్ర మల్లయ్య, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్‌యాదవ్, అడ్వకేట్ సుంకరబోయిన రాజుయాదవ్,ఓయూ విద్యార్థి ఐకాస చైర్మెన్‌జటంగి సురేష్, జనసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుల్ల జనార్దన్‌యాదవ్, మర్యాద సైదులు, తోట శ్రీనివాస్‌యాదవ్, ఆవుల అంజయ్యయాదవ్, ఆవిదొడ్డి శ్రీకాంత్, ముక్కాల వెంకన్న, నూకల నాగరాజు, మట్ట వాసు, శ్రీశైలం, శీలా యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిడమర్తి అంకులయ్య, సిరంగి ఏడుకొండలు ఉద్యోగులను కోరారు.సోమవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 16 నుండి ప్రారంభమైన పాతపెన్షన్ సాధన రథయాత్ర పట్టణంలో నేడు సాయంత్రం 5.30 గంటల నుండి ప్రారంభం. బైపాస్ రోడ్డు కోమరబండ నుండి బైక్ ర్యాలీ తో ఖమ్మం క్రాస్ రోడ్ వరకు సంకల్ప రథయాత్ర జరుగుతుందన్నారు.

ఆగస్టు 4న కార్మికగర్జన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆగసుట 4న హైదరాబాద్‌లో జరిగే కార్మిక గర్జనను విజయవంతం చేయాలని ప్రగతిశీల కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎల్.పద్మ పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఇమాంపేట మోడల్ స్కూల్ హాస్టల్ లో కార్మిక గర్జనకు సంబం ధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లా డారు. ఈ కార్యక్ర మంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమా ర్,వర్కర్స్ పాల్గొన్నారు.



19 నుండి 21 వరకు నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చే హైదరాబాద్ మెట్రో బోర్డు నీటి సరఫరా లో ఈ నెల 19 నుండి 20వ తేదీ వరకు అంతరాయం ఏర్పడుతుందని, గోదావరి నుండి మంచినీటి సరఫరా చేయలేమని మిషన్ భగీరథ కార్యనిర్వాహణ ఇంజనీర్ అధికారి డి.లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు వచ్చే మెట్రో బోర్డు 3000 మిల్లీమెటర్ల వ్యాసార్థం కలిగిన పైపులైను పెద్దపల్లి జిల్లాలో అప్పన్నపేట చెరువు దగ్గర మరమ్మతుల కారణంగా హెచ్ఎం డబ్ల్యుఎస్ గోదావరి జలాలు జిల్లాలో మూడు రోజులపాటు నిలిపివేస్తున్నదని తెలిపారు. జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, బీబీనగర్, వలిగొండ, భువనగిరి, ఆత్మకూరు,మోటకొండూరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, రామన్నపేట(8) మండలాల పరిదిలోని ఆవాసాలకు గోదావరి నుండి వచ్చే మంచి నీటి సరఫరా చేయలేక పోతున్నామని ప్రజలు గమనించాలని తెలిపారు.

‘రేవంత్‌రెడ్డికి మతి భ్రమించింది’

నవ తెలంగాణ- అడ్డగుడూర్

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి మతిభ్రమించి ముఖ్యమంత్రి, మంత్రులపైననోటికి వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్వీ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రేవంత్‌రెడ్డి పాత్ర ఏంటి ఆంధ్ర బాబు చంద్రబాబుకు తొత్తుగా ఉన్నాడని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ రైతులకు 3 గంటల కరెంటు 8 గంటల కరెంటు సరిపోతుందని మాట్లాడాన్నారు. ఇప్పుడు రైతులు అందరు వ్యతిరేకమయ్యేసరికి 24 గంటలు అని చెప్పేసి మాట్లాడుతున్నాడని తెలిపారు. తెలంగాణ రైతుల పొట్టకొట్టి రాజకీయాలు చేద్దామనుకునే రేవంత్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



వేములకొండను మండలంగా ప్రకటించాలని వినతి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలకేంద్రంగా ప్రకటించాలని వేములకొండ మండల సాధన సమితి సభ్యులు సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించి మండలం ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల అంజయ్య , ఎంపీటీసీ సామ రాంరెడ్డి, బోడ బాలయ్య, కీసర్ల సత్తి రెడ్డి, కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి, బోడ సుదర్శన్,ఎలగందుల రవీందర్, కొత్త రామచంద్రం,పులిపలుపుల రాములు, కొత్త వెంకటేశం, తోట నరసింహ, కాడిగళ్ల రామ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌడ ఐక్య సాధన సమితి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిర్వహించారు. అధ్యక్షులు ఫౌండర్ అంబాల నారాయణ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా, నియోజకవర్గ నియామకాలను,కల్లుగీత కార్మిక చైర్మెన్ పల్లె రవి గౌడ్ చేతుల మీదుగా, ఆలేరు పట్టణానికి చెందిన గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు.జిల్లా మీడియా కన్వీనర్ దూడల సాగర్ గౌడ్ ని,యూత్ ప్రధాన కార్యదర్శిగా, దూసరి మురళీధర్ గౌడ్ ను, కార్యదర్శిగా, ఊట్కూరి నరేందర్ గౌడ్ ను,ఆలేరు నియోజకవర్గ యూత్ అధ్యక్షునిగా, ఊట్కూరిసురేష్‌గౌడ్ ను నియమిస్తూ వారికి నియామకపత్రాలు అందజేశారు

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో సోమవారం రాజీవ్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన పదివేల రూపాయలను చౌటుప్పల్ పట్టణానికి చెందిన కర్నాటి మోహన్ కుమార్తె చదువు కోసం ట్రస్టు కార్యదర్శి ఎమ్ఎ.ఖయ్యూమ్ మోహన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ట్రస్టు నిరుపేద కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చామకూర రాజయ్య పాల్గొన్నారు.

గంధమల్ల ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నట్టా..లేనట్టా..?

నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు నియోజకవర్గానికి ప్రధాన జలవనరుగా ఉన్న గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలేరు నియోజకవర్గానికి తీరని అన్యాయం చేశారని కాంగ్రెస్ మండలకార్యనిర్వాహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. సోమవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి కొండపోచమ్మ రిజర్వాయర్ ను సందర్శించి,అనంతరం మాట్లాడుతూ.. సహజ సిద్ధంగా ఉన్న గంధమల్లను రిజర్వాయర్ గా ఏర్పాటుచేసి ఆలేరు నియోజకవర్గానికి సాగు. త్రాగు నీరు అందిస్తామని గత రెండు సార్లు జరిగిన ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్దిపేట జిల్లాలోని మర్కుక్ మండలంలోని ఎర్రవెల్లి గ్రామంలో ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ భూములకు సాగునీరు అందించే ప్రధాన ఉద్దేశంతో కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణం చేశారని ఆరోపించారు.అసలు గందమల్ల ప్రాజెక్ట్ నిర్మాణం ఉన్నట్టా లేనట్టా అని గ్రామ ప్రజలు అయోమయంలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ఆలేరు నియోజకవర్గానికి ప్రధాన జలవనరుగా ఉన్న గంధమల్ల ను రిజర్వాయర్ గా నిర్మాణం చేసేందుకు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చొరవ తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షుడు తలారి అశోక్ మండల కాంగ్రెస్ నాయకులు గడ్డ మీది యాదగిరి కోట సురేష్ బుక్య రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

కూనూరు కెనరాబ్యాంకులో చోరీకి యత్నం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గుర్తుతెలియని దుండగులు బ్యాంకులో చోరీకి పాల్పడిన సంఘటన భువనగిరి మండలంలోని కెనరా బ్యాంక్ లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కునూరు కెనరా బ్యాంకులో శనివారం క్లోజ్ చేయగా ఆదివారం సెలవు కావడంతో గుర్తుతెలియనీ దుండగులు చివరికి విఫలయత్నం చేసి వెనుతిరిగి వెళ్ళిపోయారు. కాగా వారు బ్యాంకు పక్కన కిటికీ కి గ్రిల్స్ ను కట్ చేసి తాళం పగలగొట్టారు. బ్యాంకులో స్ట్రాంగ్ రూములు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేయగా, ఓపెన్ కాకపోవడంతో వేను తిరిగి వెళ్లిపోయారు. బ్యాంకు మేనేజర్ పానుగోతు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు భువనగిరి రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

18, 19వ తేదీల్లో సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణాతరగతులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 18,19 తేదీల్లో యాదగిరిగుట్టలోని మున్నూరు కాపు సంఘం భవనంలో జరిగే సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ కోరారు. సోమవారం పట్టణంలోని బజారు హమాలీ కార్మికులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తరగతులకు 200 మంది ముఖ్యమైన నాయకులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన యాదగిరి, అంగిరేకుల సత్యనారాయణ, నిలిగొండ మహేందర్, ఎగ్గిడి ఐలయ్య ,చిన్నం బాలరాజు , రేగు బీరయ్య, రాములు పాల్గొన్నారు.

బాలకృష్ణ, ప్రసాద్‌లకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరురూరల్

ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫె షనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా గుర్రాల బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శిగా బండారి ప్రసాద్ ఎన్నిక కావడంతో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కొలనుపాక గ్రామంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ సోమవారం గజమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చాడ నాగరాజు, ఉపాధ్యక్షుడు గుర్రాల బాలరాజు, జిల్లా ముదిరాజ్ మచ్చ శాఖ డైరెక్టర్ శంకర్ ,ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్వీపర్ల సమస్యలు పరిష్కరించండి

భువనగిరి : స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలోని జెడ్పీకార్యాలయం ఎదుట స్వీపర్లు చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారం 17వరోజుకు చేరుకున్నాయి.దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి ఆర్థిక సహాయం చేశారు. అసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీపర్లకు కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించాలని,లేదంటే కాంగ్రెస్‌ధ్వర్యంలో పెద్ద ఎత్తున్న నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

పోరాట యోధుడు పాల్వంచ రాములు

- రాములు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ సాయుధ పోరాటం యోధుడు పాల్వంచ రాములు స్ఫూర్తితో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాట నిర్వహించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి సూచించారు. సోమవారం పాల్వంచ రాములు 16వ వర్ధంతిని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో పాల్వంచ రాములు వన్నెతగ్గని పాత్ర వహించారన్నారు. బీంరేడ్డి నర్సింహారెడ్డి దళంలో పనిచేసి అరెస్టు అయి జైలు జీవితాన్ని అనుభవించారాన్నారు. పహిల్వాన్ పురం, టేకులసోమారం ప్రాంతంలో నిజాం రజాకార్లకు కల్లు కుండలు పగులగొట్టి కల్లు తాగడానికి దొరకకుండా చేసి ఎదురించి పోరాడాడన్నారు. రామన్నపేట ప్రాంతంలో సీపీఐ(ఎం)లో కీలక భూమిక పోషించి, కుటుంబంలో కమ్యూనిస్టు భావాలను పెంపొందించి, నాయకులను తయారు చేసిన పోరాట యోధుడు ఆయన అన్నారు. పాల్వంచ రాములు ఆశయాల సాధనకోసం అందరూ ముందుకు నడుస్తూ ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, టౌన్ కార్యదర్శి గాదె నరేందర్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, పిట్టల శ్రీనివాస్, నాయకులు పాల్వంచ జగతయ్య, పాల్వంచ శంకరయ్య, పాల్వంచ లక్ష్మి, గొరిగె సోములు, సత్యం, రమేష్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలా ఆదుకునేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట



తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడంతోపాటు రైతుబంధు పేరిట పెట్టుబడి సహాయం ఎకరాకు 5వేల రూపాయలు, రైతు భీమా అందిస్తూ అన్ని విధాల ఆదుకుంటుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అసత్య ప్రచారాలు చేయడం దారుణం అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, కంభంపాటి శ్రీనివాస్, సర్పంచులు గుత్తా నరసింహ రెడ్డి, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, దోమల సతీష్, ఎండి అమీర్, ఉపసర్పంచ్ పొడిచేడు కిషన్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బందెల రాములు, నీల దయాక,ర్ బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, బొక్క పురుషోత్తం రెడ్డి, పోలేబోయిన నరసింహ, గోగు సత్యనారాయణ, కడమంచి స్వామి, కన్నెబోయిన ఐలయ్య, ఎండి ఇనాయత్ బెగ్, రామిణి రమేష్, బొడ్డు ఆల్లయ్య, కోళ్ల కిషన్, ఆవుల శ్రీధర్, జెట్టి శివప్రసాద్, నోముల శంకర్, బండ దామోదర్ రెడ్డి, జెట్టి సైదులు, ఎడ్ల సురేందర్ రెడ్డి, ముక్కామల సత్తయ్య, ఎండి అస్లాం బేగ్, ఎండి నాజర్, బాసాని రాజు, చెరుకు ఉపేందర్, గాదే రాము, పులిపలుపుల వీరస్వామి, అనంత చారి, కొండూరుశంకర్, బొల్లంసతీష్, పావురాల నరసింహ పాల్గొన్నారు.

మైనారిటీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం తప్ప హామీలను నెరవేర్చడంలో విఫలం అవుతుందని ప్రధాన కార్యదర్శి ఎండి.మాజార్ విమర్శించారు. సోమవారం పట్టణ మైనార్టీ కాంగ్రెస్‌ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ పేరుకే గొప్పలు చెప్పుకోవడం తప్ప మైనారిటీలకు చేసిందేమీ లేదని అన్ని వాగ్దానాల్లో విఫలమయ్యాడని తెలిపారు. ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, వక్ఫ్ బోర్డ్ కి జ్యూడిషల్ పవర్ ఇస్తానన్న కేసీఆర్ ఏది అమలు కాలేదన్నారు. షాది ముబారక్ విషయంలో రెండు సంవత్సరాల వరకు వేచి చూడవలసి వస్తుందని ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో ఉన్నాయని మైనారిటీల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ రషీద్ హుస్సేన్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు ఎండి.అవేజ్ చిష్టి మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి.ఆబిద్ అలీ , ఎండి.సలావుద్దీన్ ,ఎండి .ఎజాజ్ పాల్గొన్నారు.



ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలి

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం

ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే గట్టుప్పల పుట్టపాక గ్రామాల మధ్య కాంతి ఫార్మా కంపెనీ కి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని పుట్టపాక సర్పంచ్ అఖిలపక్ష కమిటీ నాయకులు సామల బాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపాక గ్రామంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మా కంపెనీ యాజమాన్యం తప్పుడు పత్రాలతో ప్రభుత్వాన్ని కోర్టును పక్కతోవ పట్టిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఫార్మా కంపెనీకి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలన్నారు. ఆసరా ఫౌండేషన్ చైర్మెన్ బల్ల శివశంకర్ మాట్లాడుతూ ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ముచ్చర్ల వద్ద అనుమతులు ఇస్తున్నందున అక్కడే కాంతి ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఇడం కైలాసం మాట్లాడుతూ ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా నాయకులు చాపల మారయ్య, రమేష్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఫార్మా కంపెనీ కాలుష్యం కు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్ గౌడ్, పుట్టపాక ఎంపీటీసీ సభ్యురాలు మర్రి వసంత, వెల్మకన్నె సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీపీఐ(ఎం)నాయకులు గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్ కేసిరెడ్డి యాదవరెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గజం హనుమంతు, చేనేత జాతీయ అవార్డు గ్రహీత కొలను రవి, కాంగ్రెస్ నాయకులు పిట్ట కృష్ణ, దేప ప్రవీణ్ రెడ్డి, బిజెపి నాయకులు కంపె దుర్గయ్య, పొలగొని సత్యనారాయణ, టిడిపి నాయకులు అవ్వారి సుబ్బారావు, చిలువేరు జంగయ్య గ్రామ ప్రముఖులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల వివక్ష

నవతెలంగాణ -భువనగిరి

మధ్యాహ్న భోజన వంట కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వివక్ష తగదని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ అన్నారు. పెండింగ్ బిల్లులు పెంచిన వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నేడు 8వ రోజు భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ 8 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, నాయకులు బచ్చమ్మ మణెమ్మ సంధ్య, పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



తుర్కపల్లి

నవతెలంగాణ -తుర్కపల్లి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక జేఏసీ గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మిక సంఘాలు తుర్కపల్లి మండలంలో 11వా రోజు సమ్మె సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం హాజరై సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ,మాట్లాడారు..మల్టీ వర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గ్రామపంచాయతీలో సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పి ఆర్ సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ.19వేలు చెల్లించాలని ఆలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరి



రామన్నపేట

వారిగా పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.15వేలు పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రీషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్ కు ఇతర స్కేల్ సిబ్బందికి రూ.19.500వేలు చెల్లించాలని,కారోబార్ బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు .ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తోటి వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, కళాకారులు ఎండి జహంగీర్, సిహెచ్ దానయ్య,గ్రామపంచాయతీ సంఘం మండల అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసరబోయిన శ్రీశైలం, ప్రచార కార్యదర్శి బూచి శేఖర్ ,కోశాధికారి తోటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు ధనావత్ మల్లేశం, బాలాజీ గోపాల్ ,బాద్నా గోవింద్ ,పద్మ ,పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె సోమవారం 12వ రోజు చేరుకుంది. సందర్భంగా మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి తమ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పంచాయతీ కార్మికులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని జీపీ కార్మికుల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి, మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ లతోపాటు కార్మికులకు హామీ ఇచ్చారు. అనంతరం గణపతి రెడ్డి సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 50ను సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డంతఈశ్వర్, పోట్ట యాదమ్మ , మంద యాదగిరి, పాశం బాలయ్య, సిల్వర్ రమేష్, ఎల్లయ్య, నరసింహ, ఐలయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జేఏసీ మండల అధ్యక్షులు గ్యాదపాక రమేష్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 12వ రోజుకు చేరిన సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మీ ,యాదగిరి, ఉప్పలమ్మ, దేవయ్య, అంజయ్య ,దివ్య ,యాకోబు, జాంగిర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: డిమండ్ల సాధన కోసం జిపి కార్మికులు చేస్తున్న సమ్మెకు సోమవారం సిపిఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసచారి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు12రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చింతకాయల నర్సింహా, ఉప్ప లపల్లి బాలకృష్ణ,జనిగల నర్సింహా తది తరులు పాల్గొ న్నారు.

రామన్నపేట : గ్రామపంచాయతీ కార్మికుల అన్యాయమైన సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి సమస్యలను పరిష్కరించి కార్మికులు చేస్తున్న సమ్మెను నిర్మింపజేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పన్నెండవ 12వ రోజు జరిగింది. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపి, కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఎండ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన తగదన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం పంతొమ్మిదివేల ఐదు వందల రూపాయలు ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ



చౌటుప్పల్

కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య, సిఐటియు మండల



బీబీనగర్

కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ యంపిపి నాగటి ఉపేందర్, నాయకులు బోయిని ఆనంద్, గాదె నరేందర్, కల్లూరి నగేష్, వేముల సైదులు, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు బందెల భిక్షం, మండల కార్యదర్శి నకిరెకంటి రాము తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికులు సమస్యలు



సంస్థాన్‌నారాయణపురం

పరిష్కరించాలని పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె సోమవారం 12వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, కారోబార్ల సంఘం నాయకులు రమేశ్ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 12 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. కనీస వేతనం అమలుచేయాలని, అర్హులైన వారందరిని రెగ్యులర్ చేయాలని, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈ సమ్మెలో నాయకులు గుడ్డేటి పాపయ్య, ఉప్పు మారమ్మ యాదమ్మ, లక్ష్మమ్మ సంతోష, వెంకటేశం, రాజు పాల్గొన్నారు.

మోటకొండూర్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగింది. గ్రామపంచాయతీ ఉద్యోగ ,కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం 12వ రోజు కొనసాగింది. సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ,మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య పట్టణ కార్యదర్శి గోపగాని రాజు మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.

కేవీ.రాజు విగ్రహావిష్కరణకు కూనంనేని రాక

నవతెలంగాణ-మఠంపల్లి

మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సీపీఐ నాయకులు కేవీ.రాజు స్మారకస్థూపాన్ని ఆవిష్కరించేందుకు ఈనెల 20న ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు రానున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.సోమవారం కేవీ. రాజు స్మారకస్థూపాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజు ఏప్రాంతంలో చేసిన పోరాటాలను గుర్తు చేశారు.స్థూపావిష్కరణకు రాజకీయాల కతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంబాల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, మండల కార్యదర్శి పున్నయ్యసీనియర్ నాయకులు దాసరథి రామకృష్ణ, పొందుగులచాంద్, సన్నేగుండ్ల చిన్న జాన్ పాల్గొన్నారు.

మంచినీటి క్యాన్లు పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని వంచగూడెం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బీర్ల ఐలయ్య గ్రామస్తులకు మంచినీటి క్యాన్లను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మాటూరి కృష్ణ మూర్తి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బందారపు మధు, బీర్ల యువసేన నాయకులు భీమ గాని శ్రీనివాస్, ఎరుకల మహేశ్వరి ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అమావాస్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలో శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు, వేదాటి సత్యనారాయణ శాస్త్రి , ఆలేటి రంగన్న పంతుల ఆధ్వర్యంలో, శ్రీ చాముండేశ్వరి సహిత శివాలయంలో అర్చకులు రఘుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనకదుర్గమ్మ ఆలయంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సరాబ్ సంతోష్ కుమార్, ఆలేరు వైశ్య సంఘం అధ్యక్షుడు అయితే వెంకటేష్, వాసవి పరపతి సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం పడకంటి సందీప్, నానమ్మ పడకంటి సుశీలమ్మ పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు ఎఫ్ , జిల్లా కమిటీ సభ్యులు యే లగల కుమారస్వామి, యేలుగుల స్వర్ణలత, ఐ వి ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు సముద్రాల కల్పన ,చెల్లేటి నాగయ్య, బెల్లే సంతోష్, ఎర్రం బాలచందర్, మంచన మల్లేశం, బచ్చు మణికంఠ పాల్గొన్నారు.

మండల బూత్ సమావేశాలు

నవతెలంగాణ-బొమ్మలరామరం

బొమ్మలరామరం మండలంలోని మర్యాల, చీకటి మామిడి,చౌదర్ పల్లి, నాయకుని తండా,కె.కె తండా,పిల్లిగుండ్ల తండా గ్రామాల్లో సోమవారం బిజెపి బూత్ స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరి శంకర్ గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పార్టీ ని బూత్ స్థాయ లో బలోపేతం చేసి ,ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జెగ్గర్ల ఆనంద్ ,బి.జె.పి సీనియర్ నాయకులు రంగారామా గౌడ్ , తిరుమల క్రిష్ణ ,ముత్యాల హనుమంత రెడ్డి ,చీర గణేష్ , తూముకుంట గణేశ్ ,సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్ చారి , బూత్ అధ్యక్షులు ముత్యాల సురేందర్ రెడ్డి , బొల్లు హేమంత్ యాదవ్ , పండుగు బాబు,నాయకులు ముద్దం రాజానారయణ రెడ్డి , కాటం ఐలేష్ , చీరాల విక్రాంత్ రెడ్డి ,నాగిరెడ్డి సుధీర్ రెడ్డి , ముద్దం శేఖర్ రెడ్డి , నాగిరెడ్డి సుభాష్ రెడ్డి , బింగి సాయి కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం కూనూర్ గ్రామానికి చెందిన ముగ్గురు అనారోగ్యం పలుగాక, వైద్య ఖర్చుల కు దరఖాస్తు చేసుకోగా, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కూనూర్ గ్రామానికి చెందిన దొమ్మటి విజయకు రూ. 34వేలు, చిన్నబతిని దామసమ్మ 60వేలు, బతిని శ్రావణ్ కుమార్ 53వేల విలువగల చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనగాం పాండు, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, గ్రామ సర్పంచ్ అంకర్ల మురళి కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్రబాబు, మండల నాయకులు కటిక జంగయ్య యాదవ్,బూరుగు లక్ష్మా రెడ్డి, అశోక్, గ్రామశాఖ బిసి సెల్ అధ్యక్షులు బతిని సాయి పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పట్ల మొండివైఖరి విడనాడాలి

- **కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటగోపి**

నవతెలంగాణ-కోదాడరూరల్

12 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి అన్నారు.సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు 12వ రోజు ఆ సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమవరపు రాధాకృష్ణ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి లింగయ్య, మండల అధ్యక్షులు ముత్తయ్య, కార్మికులు పిడమర్తి సైదులు,నరేష్,సుశీల, లక్ష్మీ, కుమారి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రధాన రహదారిపై జీపీ కార్మికులు భిక్షాటన చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర



చిలుకూరులో..

నాయకులు రాధాకృష్ణ,గ్రామపంచాయతీ కార్మికులు నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగయ్య, మండలఅధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు, నరేష్ ,చందు, శీను, బాబు, నాగరాజు, లాజరు, సైదులు పాల్గొన్నారు.

చిలుకూరు : జీపీ కార్మికులను వీలైనంత త్వరగా విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెను



గరిడేపల్లిలో...

సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కోడూరు వెంకటేశ్వర్లు,ఎడవెల్లి పుల్లారావు, రాయబారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మె కొనసాగింది.సమ్మె శిబిరాన్ని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటగోపి సందర్శించి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు శ్రీనివాస్, కృష్ణ, నాగరాజ్, నాగయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ వివక్ష తగదని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆయన మద్దతు తెలిపారు.జీపీ కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు షేక్‌యాకుబ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులు దోసపాటి భిక్షం,కేవీపీఎస్ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ సైదులు,గోపి, కోట సైదులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల కేంద్రంలో గ్రామంలో చెత్తను ట్రాక్టర్ తో తొలగిస్తుండగా సమ్మె చేస్తున్న కార్మికులు చెత్త ట్రాక్టర్‌ను అడ్డుకున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేరే అంతవరకు పనిలోకి చేరనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి వీరబాబు, ప్రసాద్, రాములు ,చంద్రావు, ఉపేందర్, నర్సయ్య, వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, తమలపాకుల విజయ్, నాగరాజు, సతీష్, ఇరుగు సత్యనారాయణ, సోమపొంగు రామకృష్ణ, గుండు సురేష్, డేగ అనుమంతు, నెమ్మది ఉపేందర్ ,హనుమంతు, భాస్కర్, వెంకటేశ్వర్లు, పద్మ ,శ్రావణ్ ,కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్: గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు పనికి తగిన వేతనాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు.జీపీ కార్మికుల సమ్మెకు వారు సంఘీభావం తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.అసిన్‌మియా, కొప్పులవీరారెడ్డి, వెంకటరెడ్డి, కనకయ్య, నేరమ్మ, ఎల్లమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, శ్రీను, నాగరాజు, కొండలు, సైదులు, పున్నయ్య, రంగారెడ్డి, నాగమణి, వెంకటేశ్వర్లు, నవీన్ ,రామయ్య, కోటయ్య ,నాగరాజు, రామారావు ,వినోద్, వెంకన్న, వీరారెడ్డి ,శ్రీనివాసరెడ్డి, అంజి, ప్రసాద్ ,రత్నం ,రాములు, ఇందిరమ్మ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలకేంద్రంలో జీపీ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో



చింతలపాలెంలో...

సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాములు, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ(ఎం) మండలకార్యదర్శి సుందరమౌళేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఉస్తెల నారాయణరెడ్డి, సీపీఐ(ఎం) మండలనాయకులు జంగాల పుల్లయ్య, పంతులు జానిమియా, సీపీఐ మండలకార్యదర్శి చింతిరాల రవి, జియాలుద్దీన్, అబ్దుల్‌పాషా, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలచంద్రుడు, మండల నాయకులు రమేష్, పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని రాయగిరి పరిధిలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో ఎడ్ల వెంకట్ రెడ్డి కుమారుడు వినీల్ రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, రైస్ బ్యాగులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల వెంకటరెడ్డి, భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఏవిఆర్ యువసేన నాయకులు అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి

శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మునిసిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్న మహేష్ సహకారం తో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏ.వి.కిరణ్ కుమార్. రచ్చ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మెన్ కాలేరు లక్ష్మణ్ పాల్గొన్నారు.

పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాస్కర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు యూత్ కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన కాసుల భాస్కర్ ను నియమిస్తూ , భువనగిరి పార్లమెంటు సభ్యులుకో మటిరెడ్డి వెంకటరెడ్డి సోమ వారం నియామక పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు.



కారంచేడు అమరులకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కారంచేడు సంఘటన మానవచరిత్రలోనే ఒక దురదృష్టకరమైనదని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఆ సంఘటన జరిగి నేటికి 37 ఏండ్లవుతున్న సంఘటనలో మరులైన వారికి ఆ పార్టీ సూర్యాపేట జిల్లా కమిటీ తరుపున సోమవారం విక్రమ్ భవన్లో జోహార్లర్పించారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్రఅఖిల్, జిల్లా అధ్యక్షులు పుల్హూరి సింహాద్రి,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ,ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ వీరబాబు, శ్రీకాంత్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన పట్టణానికి చెందిన పాశకంటి శ్రీనివాస్‌ను ఆలేర్ పట్టణంలో సోమవారం కమలమ్మ జనార్దన్ గార్డెన్ ఆవరణలో, పద్మ శాలి సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాస్ ధనంజయ్య ఆధ్వ ర్యంలో శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పద్మ శాలి సంఘం అధ్యక్షులు బింగి నర్సిహులు, జిల్లా ఉపాధ్యక్షులు బేతి రాములు, మాజీ సర్పంచ్ చింత కింది మురళి, సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు ,బొట్ల సంపత్ ,గుజ్జ అశోక్,చిట్టిమిళ్ళ వెంకటేష్, చింత కింది రాములు, ఎలా గందుల రామారుషి, చిట్టిమిళ్ళ సిద్ధులు,భువనగిరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరు టౌన్

పట్టణంలో ఇటీవల కుక్క కాటుకు గురై మృతి చెందిన ఎలగందుల జ్యోతి కుటుంబానికి సోమవారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులు ఎలగందుల రాజును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకింది మురహరి , చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, మంగళపల్లి నాగరాజు, చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో బుసిరెడ్డి ఫౌండేషన్

పరోపకారమే లక్ష్యంగా పాండురంగారెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర

అయన అపర కుబేరులు కాదు. లక్షల జీతాలు వచ్చే ఉద్యోగాల్లో లేరు. పెద్ద పెద్ద కంపెనీల తోడ్పాటు అంతకన్నా లేదు. అయితేనేం పరులకు సేవ చేయడానికి ఆస్థులు, అంతస్తులు అక్కర్లేదని స్పందించే గుణం ఉంటే చాలు అని నిరూపిస్తున్నారు. సొంత లాభం కొంత మానుకొని సేవలు చేస్తూ.. ప్రేమను పంచుతూ తోటి వారికి ఎలా సాయపడవచ్చో చేసి చూపిస్తున్నారు బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి. మానవసేవే మాధవ సేవ అన్నారు. పెద్దలు సేవతోనే నిజమైన సంతృప్తి ఉందని బుసిరెడ్డి పౌండేషన్ విభిన్న రకాల కార్యక్రమాలు చేపడుతున్నారు.సేవా సంస్థ స్థాపించి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. తమ పనులు చేసుకుంటూనే వీలైతే కొంత సమయమైనా సామాజిక సేవ చేయడానికి వెచ్చిస్తున్నారు. తమ చుట్టూ ఉండే పేదలు, బడుగులు, వికలాంగులు, పలు కారణాలతో బాధపడుతున్న వారికి అపద్బాంధవుడుగా నిలుస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వెయ్యి మందికిపైగా తన పౌండేషన్ ద్వారా సాయం అందిచారు. అందులో భాగంగా సోమవారం పెద్దవూర మండలంలోని జయరాం తండాలో 05, కోమటికుంట తండాలో 06, భాసోనిబావితండలో 05, ఎర్ర కుంట తండలో 02, ఊట్లపల్లి, గేమ్యనాయక్ తండలో 04, పులిచర్లలో 06, ఊటపల్లిలో 04గురు, ఏ నెమీది తండాలో 04, పోతునూరు లో 06, సంగారం లో 04 పినవూరలో 02 మొత్తం 50 మందికి ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం రూ.2,50,000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బానావత్ శంకర్, నరేష్, చీనా దీపానాయక్, అనిత మేఘ శ్యామ్ రెడ్డి, తిరుమల గిరిసాగర్ వైస్ ఎంపీపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, ఎంపీటిసి పులిమాల కృష్ణారావు, ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని ముత్యాలమ్మగూడెంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న సామ పద్మమ్మ, జారిపడి కాలు విరిగిన ఎండీ.యాకుబ్ బీ ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. సత్యసాయి సేవా సంస్థ భజన మండలి కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ద్వారా బాధితుల గురించి తెలుసుకొని సోమవారం నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ, జ్యోతి, మేడిశెట్టి అంజయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక ఉపాధ్యాయులకు అన్యాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గత 19 సంవత్సరాల నుండి దివ్యాంగా విద్యార్థులకు ప్రత్యేక విద్యను అందిస్తూ వారిలో ఎన్నో మార్పులు తెస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఉపాధ్యాయులకు అందించే అన్ని సౌకర్యాలను తమకు వర్తింప చేయాలని, విద్యార్థులకు ప్రత్యేక బోధనోపకర పరికరాలను అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నంది అవార్డు గ్రహీత పెరుమాళ్ళ కుమారికి సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నంది అవార్డు గ్రహీత పెరుమాళ్ళ కుమారికి ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. కాగా పెరుమళ్ళ కుమారి కరోనా సమయంలో పేద ప్రజలకు ఎంతో అండగా ఉండి మనం ఫౌండేషన్ ద్వారా, విద్యార్థులకు, పేద ప్రజలకు, అనాధాశ్రమాలకు, వృద్ధాశ్రమాలకు, ఎన్నో సహాయ సహకారాలు అందించారు. ఆమె సేవలకు గాను నంది అవార్డు ఇవ్వడం పట్ల హర్షిస్తూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్, షణ్ముఖ, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కత్తుల జగన్, సత్యశోధక్ సమాజ్ జిల్లా అధ్యక్షులు గాదె లింగస్వామి, బీఎస్పీ సీనియర్ నాయకులు రంగాపూరి యాదయ్య, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మాతంగి లింగస్వామి, పెరిక అంజయ్య, కట్టెల మహేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్, ఇన్‌చార్జి కుడుతాల నాగరాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కత్తుల సందీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-త్రిపురారం

మండల పరిధిలోని బడాయి గడ్డ గ్రామానికి చెందిన నాగ నాయక్ ఇటీవలే ప్రమాదవశాత్తు చెయ్యి పోవడంతో సోమవారం మండల నాయకులు బాధితుని పరామర్శించి 10,000ల రూపాయలు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందశేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, మండల పరిషత్ సలహాదారుడు అనుముల శ్రీను, వాసురెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి అల్లంపల్లి జానయ్య పాల్గొన్నారు.

బాల సాహిత్యానికి జగదీశ్వర్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



బాల సాహిత్యాన్ని ప్రోత్సహించడమే పెండెం జగదీశ్వర్ కు నిజమైన నివాళి అని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నాగార్జున కళాశాలలో పెండెం జగదీశ్వర్ స్మారక జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ మరణానంతరం ఆయన మిత్ర బృందం జగదీశ్వర్ కీర్తిని చిరస్థాయిగా నిలిపేందుకు పురస్కారాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న పుప్పాల కృష్ణమూర్తి మాట్లాడుతూ పెండెం జగదీశ్వర్ సాహిత్యాన్ని ప్రభుత్వం పాఠశాలల గ్రంథాలయాలకు సరఫరా చేయవలసిన అవసరం ఉంది అన్నారు. మేరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ బాలల కోసం తన జీవితమంతా పరితపించిన సాహితీవేత్త జగదీశ్వర్ అని కొనియాడారు. జగదీశ్వర్ పాఠ్య పుస్తక రచయితగా జాబిలి సంపాదక వర్గ సభ్యుడిగా బాలల కోసం అనేక విశిష్ట రచనలు చేశారని కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. ప్రముఖ కవి ఏబూషి నరసింహ జగదీశ్వర్ స్మారకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, మాదగాని శంకరయ్య, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ ఉప్పల పద్మ డాక్టర్ మండల స్వామి, సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, డాక్టర్ చింతోజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె సోమవారానికి 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, హరికృష్ణ, జైపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎల్లయ్య, యాదగిరి, సులోచన, ఈరమ్మ అరుణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 12 వ రోజుకు చేరుకుంది. సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పగడాల లింగయ్య, పుప్పాల యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో గత 12 రోజుల నుండి సమ్మె చేస్తున్న



గ్రామపంచాయతీ కార్మికులకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సోమవారం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలఅధ్యక్షులు దోరేపల్లి మల్లయ్య, మంగారెడ్డి ఊరే ప్రభాకర్, ఊరే వెంకటయ్య, మద్దిమడుగు సత్యం పాల్తి రాజారావు, ఏసు సైదులు, బిక్షం, రమావత్ కృష్ణ, యాదయ్య, రాములు, సైదమ్మ, అలివేలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

డిండి : గ్రామపంచాయతీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని గత కొద్ది రోజులుగా నిర్వహిస్తూలో భాగంగా సోమవారం 13వ రోజు డిండి మండల కేంద్రంలో బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా జిపి కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామావత్ జవహర్లాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ల సంఘం ఉపాధ్యక్షులు లాభాన్, కార్యదర్శి ఎర్ర గణేష్, సభ్యులు రాత్లవత్ పరాకుష్, రామావత్ రాములు, కరంటోత్ భారతి, కరంటోత్ సుజాత, వెంకటమ్మ, రవి, రాజా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు దామరచర్లలో సోమవారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బైరం దయానంద్, గ్రామపంచాయతీ వర్కర్స్ మండల కన్వీనర్ శ్రీరాములు, కే.నాయుడు, లక్ష్మయ్య నాగయ్య, కృష్ణారెడ్డి, పూలమ్మ, జూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని బీఎస్పీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సోమవారం బహుజన సమాజ్ పార్టీ తరపున పూర్తి మద్దతు తెలిపి ఆయన మాట్లాడారు. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బత్తుల ప్రసాద్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, పెద్దవూర మండల అధ్యక్షుడు కుక్క ముడి ముత్యాలు, వలికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల సుకన్య, నాయకులు సంధినేని వెంకటేశ్వరరావు, కందికంటి జానయ్య, వెంకన్న, అంజయ్య, ప్రభాకర్, మాద నాగయ్య, ఎల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి సహకారంతో సోమవారం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, ఉపాధ్యాక్షుడు రేపాల సతీష్, కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్

తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లరి, ఆడిన ఆటలు, చిన్నచిన్న గ్యాంగులు అవన్నీ ఓ మధుర క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 25 సంవత్సరాల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు. మండలంలోని చందుపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి 1998-99 పూర్వ విద్యార్థులు సోమవారం తాము చదువుకున్న పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 25సంవత్సరాల తర్వాత కలుసుకోవడం తో వారి ఆనందానికి అవధుల్లేవు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడిగా గడిపారు.అనంతరం వారు జీవితంలో సాధించిన విజయాలు, కష్టాల గురించి చర్చించుకున్నారు. తమకు విద్యా బోధనలు చేసిన గురువులను శాలువాలతో సన్మానించారు.ప్రస్తుత పాఠశాల కి ఒక స్పీకర్ బాక్స్,డ్రమ్స్ సెట్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు టి.కృష్ణమూర్తి, పి. మోహన్ రెడ్డి, యం.కిషన్‌రావు, లక్ష్మరెడ్డి, చంద్రయ్య, యం. మీనారెడ్డి, యన్. యోగిబాబు, వేణుగోపాల్, రామలింగం , విద్యార్థి ప్రతినిధులు సంద్ర నగేష్, ఈ. సరస్వతి, నర్సింహా, కృష్ణయ్య, శంకర్, వెంకట్ రెడ్డి, రూపేష్ రెడ్డి, యాదగిరి, పరశురాం, దామోదర్, గిరి, నాగలక్ష్మి, సైదులు, కరుణాకర్ ,మట్టపల్లి జ్యోతి, సునీత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డ్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేసిన కుక్కల నవనీత మోహన్ 200 మంది తన అనుచరులతో కలిసి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆవుల అయిలయ్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, సింగల్ విండో వైస్ చైర్మెన్ మెండే సైదులు, కౌన్సిలర్‌లు జిట్టా పద్మ బొందయ్య, కోనేటి క్రిష్ణ, బెల్లి సత్తయ్య, పట్టణ శాఖ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, చిట్యాల లారీ అసోసియేషన్ అధ్యక్షులు జిగిని బిక్షంరెడ్డి, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబుపై అసత్యపు ఆరోపణలు సరికాదు'

నవతెలంగాణ-మర్రిగూడ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుపై అసత్యపు ఆరోపణ చేయడం బీఆర్ఎస్ నాయకులకు సరికాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీ సమావేశం ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండుగ అని అనలేదని అంటే ఆధారాలు ఉంటే చూపించమని బీఆర్ఎస్ మంత్రులకు సవాలు విసిరారు. ఉచిత విద్యుత్‌పైన కాంగ్రెస్ నాయకులు వాక్యాలు చేస్తే బిఆర్ఎస్ నాయకులు చంద్రబాబు నాయుడుపైన ఆరోపణలు చేయడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, మండల నాయకులు ముద్దం శ్రీనివాస్‌గౌడ్, పుప్పల యాదయ్య, నెట్టు శ్రీకాంత్, కాసర్ల అంజయ్య, వంగల సత్యనారాయణరెడ్డి, భూపతి రాజు, గొల్లపూడి చిన్న, గుణగంటి శ్రీరాములు, యాదగిరి చారి, మునగాల శ్రీనివాసరావు, యాదయ్య, కొట్టం జంగయ్య, తదితరులు, పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లి కేంద్రంగా సార్వత్రిక 10వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని కేంద్రం కోఆర్డినేటర్ సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులకు ఆగస్టు 10వ తేదీ వరకు గడువు ఉన్నదని, ఇతర వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.వెంకటయ్యను ఫోన్ నెంబర్ 893959676782 లో సంప్రదించాలని కోరారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మునుగోడు : గ్రామపంచాయతీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మిట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం గత 12 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి గ్రామపంచాయతీ సిబ్బందికి తమ సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం వసతిని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు ఎర్రసాని శ్రీను, గ్రామపంచాయతీ కార్మికుల మునుగోడు మండల అధ్యక్షులు రెడ్డిమల్ల యాదగిరి, ఉపాధ్యక్షులు పందుల నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల ప్రతాప్, పంతంగి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

చింతపల్లి : చింతపల్లి మండలంలోని ప్రశాంతపురి తండా గ్రామానికి చెందిన సర్పంచ్ జగన్ నాయక్ తమ్ముడు కొడుకు మొదటి బర్తే వేడుకలలో సోమవారం ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అండే కార్ అశోక్, ప్రశాంతి పురి తండా సర్పంచ్ కేతావత్ బంగారు జగన్, కుర్మేడ్ గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, కుర్మేడు ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.